ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

పల్నాడు జిల్లా వార్తలు


5

ఆదివారం 1 డిసెంబరు 2024





ప్రాజెక్టు ఆఫీసు నమూనా డిజైన్లు



- అమరావతి ప్రతి నిర్మాణంలోనూ ప్రజా భాగస్వామ్యం
- సీఆర్‌డీఏ కార్యాలయ నమూనాలపై ప్రజాభిప్రాయ సేకరణ
- పది డిజైన్లను వెబ్‌సైట్‌లో ఉంచి ఓటింగ్ కోరిన సీఆర్‌డీఏ
- మెజారిటీ ఓటింగ్ ప్రకారమే ప్రాజెక్టు ఆఫీసు నమూనా ఎంపిక

ప్రజాభిప్రాయంతోనే..

అమరావతి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి నిర్మాణంలో తలపెట్టే ప్రతి పనికీ ప్రజలను భాగస్వామ్యం చేయాలన్న దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాజధానిలో చేపట్టే ఏ పనైనా, ప్రాజెక్టు నిర్మాణాలైనా ప్రజల ఆకాంక్షలు, సూచనల మేరకు ఉండాలన్నది రాష్ట్ర ప్రభుత్వ అభిమతంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సీఆర్‌డీఏ అధికారులు అమల్లోకి తీసుకువచ్చారు. రాజధానిలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న అమరావతి రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ(సీఆర్‌డీఏ) ప్రాజెక్టు ఆఫీసు బిల్డింగ్ డిజైన్స్ ఎలా ఉండాలన్న దానిపై సీఆర్‌డీఏ ప్రజాభిప్రాయ సేకరణ తలపెట్టింది. ముందుగా తమ సొంత ప్రాజెక్టు ఆఫీసు బిల్డింగ్ డిజైన్లు ఎలా ఉండాలన్న దానిపై ప్రజాభిప్రాయ సేకరణ తలపెట్టింది. సీఆర్‌డీఏ ప్రాజెక్టు ఆఫీసుకు సంబంధించి రూపొందించిన మొత్తం 10 డిజైన్లను సీఆర్‌డీఏ అధికారులు తమ వెబ్‌సైట్‌లో పెట్టారు. ఈ పది డిజైన్లలో ఏది నచ్చిందో ఓటు వేసే పోల్ ఆప్షన్ ఇచ్చారు. వరుస క్రమంలో పది నమూనాలు ఉంటాయి. ఈ నమూనాలను జూమ్ చేసుకుని చూసే సదుపాయాన్ని కూడా కల్పించారు. నచ్చిన డిజైన్‌ను ఎంచుకోవాలి. డిజైన్‌ను ఎంచుకున్న తర్వాత పేరు, విద్యార్హతలు, ఫోన్ నెంబర్, రివ్యూ కోరుతూ ఒక పాపప్ వస్తుంది. అవన్నీ పూర్తి చేసిన తర్వాత సబ్‌మిట్ చేయాలి. శనివారం మధ్యాహ్నం దీనిని అధికారికంగా వెబ్‌సైట్‌లో ఉంచారు. దీనిపై ఇంకా ప్రచారం కూడా చేపట్టకపోయినా.. సాయంత్రం 5 గంటలకి 438 మంది ఓటింగ్ వేశారు. ఆదివారం నుంచి సీఆర్‌డీఏ ప్రాజెక్టు ఆఫీసు డిజైన్లకు ఓటింగ్ శాతం భారీగా పెరిగే అవకాశం ఉంది. ఈ పది డిజైన్లలో దేనికి మెజారిటీ ఓటింగ్ వస్తుందో ఆ డిజైన్‌నే సీఆర్‌డీఏ అధికారులు ఎంపిక చేస్తారు.

వర్షం.. కష్టం



పిడుగురాళ్ల: టార్పాలిన్ పట్ట కప్పుకొని సీసీఐ కేంద్రానికి పత్తిని తరలిస్తున్న రైతులు



పిడుగురాళ్ల: ట్రాక్టర్‌లో దాన్యాన్ని ఇంటికి తరలిస్తున్న దృశ్యం



కొల్లూరు: మొసలిపాడు వద్ద వర్షానికి తడిసిన వరి ఓదెలు

కొల్లిపర మండలం చివలూరు సమీపంలో వరికుప్పకు పట్టాలు కప్పుతున్న రైతులు





కొల్లిపర మండలం సిరిపురం సమీపంలో నెలకొరిగిన వరిపంటను యంత్రాల ద్వారా నూర్పిడి చేయిస్తున్న రైతులు

కొల్లిపర సమీపంలో వర్షానికి నేలవాలిన వరిపంట





నిజాంపట్నం హార్బర్‌లో 3వ నెంబర్ ప్రమాద సూచిక ఎగురవేత..

- పలు చోట్ల నేలవాలిన వరి
- రైతులను వెంటాడుతోన్న ఫెంగల్
- తుఫాన్ ప్రభావంతో అన్నదాతల్లో ఆందోళన
- మొలకలు వచ్చే అవకాశం ఉండడంపై అన్నదాతల ఆవేదన

బెల్లంకొండ, పిడుగురాళ్ల, కొల్లిపర, బాపట్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): అననుకూల పరిస్థితులను అధిగమిం చారు. భారీ వర్షాలు.. వరదలను ఎదిరించారు. తెగుళ్లను తట్టుకున్నారు. పంట చేతికి వచ్చేసింది. ఇక కోతలే అనుకుంటున్న తరుణంలో ఫెంగస్ తుఫాన్ రైతన్నల వెన్నులో వణుకుపుట్టిస్తోంది. ఫెంగల్ తుఫాన్ ప్రభావం బాపట్ల జిల్లాపై ఎక్కు వగా ఉండగా గుంటూరు, పల్నాడు జిల్లాల రైతు లను వణికిస్తోంది. పంట కొత్తకు వచ్చిన సమయంలో వరుణుడు దోబూచులాడుతుండడం తో రైతులకు కంటిమీద కునుకులేకుండా పోయిం ది. తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం చిరు జల్లులకే పరిమితమవగా శనివారం ఓ మోస్తరు వర్షం కురిసింది. పంట చేతికి అందే సమయంలో వర్షాలు కురిస్తే వరి, పత్తి, మిరప పంటలు తడిచి గింజలు కుళ్ళి పోయే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోతకు వచ్చిన వరి నేలవాలుతుంటే గింజలు మొత్తం రాలి పోయే పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. గతంలో వచ్చిన ప్రకృతి విపత్తులతో ఇప్పటికే కుదేలై ఉన్న సమయంలో అరకొరగా చేతికొచ్చే పంట కూడా దక్కకుండా పోతుందేమోనన్న బెంగ రైతులను వెంటాడుతున్నది. వర్షాలతో కొంతమంది రైతులు వరి కోతలను వాయిదా వేసుకుంటున్నట్టు చెప్పారు. ఇప్పటికే కోసిన ధాన్యాన్ని వర్షం భయంతో బస్తాల్లోకి ఎత్తి ఉంచారు. రెండు రోజుల క్రితం యంత్రాలతో కోత కోయగా వచ్చిన దాన్యాన్ని రైతులు కల్లాలు, రోడ్లపై ఆరబోసుకుని ప్లాస్టిక్ పట్టాలతో భద్రపరుచుకున్నప్పటికీ వర్షానికి చెమ్మ చేరింది. పత్తి తడవకుండా రైతులు టార్పాలిన్ కప్పి పిడుగురాళ్ల సీసీఐ కేంద్రానికి తరలించే రైతులు తరలించారు. కొల్లిపర మండలంలో శనివారం మధ్యాహ్న నుంచి ఒక్కసారిగా మబ్బులు కమ్ము కొచ్చి ఎడతెరిపి లేకుండా వర్షం పడింది. గుంటూరు జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు బాపట్ల జిల్లా పరిధిలోని కొల్లూరు, భట్టిప్రోలు మండలాలు, తీర ప్రాంత గ్రామాల్లో శనివారం ఉదయం నుంచి దఫదఫాలుగా కురిసింది. ఈ వర్షానికి గాలులు తోడవడంతో నిలువు మీద ఉన్న వరి పైరు నేలవాలింది. పంట కోసిన వారి వెతలు ఒకవిధంగా ఉంటే పొలంమీద ఉన్న పైరు నేలవాలి రైతులను మరింత కలవరపెడుతోంది. నేలవాలిన పైరు ఎక్కువ రోజులు కోయకుండా ఉంటే మొలకెత్తడంతో పాటు ధాన్యం రంగుమారుతుందని రైతు లు కన్నీటి పర్యంతమ వుతున్నారు. శనివా రం కురిసిన ఓ మోస్తరు వర్షంతో తుఫాన్ ప్రమా దం తప్పితే స్వల్ప నష్టంతో రైతులు బయట పడే అవకాశం ఉంది. భారీ వర్షాలు నమోదైతే మాత్రం అన్నదాతలు కోలుకోలేని విధంగా నష్ట పోవడం ఖాయం.

హార్బర్‌లో మూడో నెంబర్ ప్రమాద సూచిక

రేపల్లె: తుఫాన్ ప్రభావంతో సముద్రంలో అలల తీవ్రత ఎక్కువగా ఉంది. ఫెంగల తుఫాన్ కారణంగా శనివారం నిజాంపట్నం హార్బర్‌లో మూడో నెంబరు ప్రమాద సూచికను ఎగురవేశారు. మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లరాదని వెళ్ళినవారు ఒడ్డుకు చేరుకోవాలని అధికారులు ఆదేశించారు. వేటకు వెళ్లిన బోట్లలో ఇప్పటికే 90 శాతం హార్బర్‌కు చేరుకున్నాయి.

పింఛన్లు.. చకచకా

- సర్వర్ స్పీడుతో 96 శాతానికి పైగానే
- ఉదయం 6 గంటలకే ప్రారంభం



సత్తెనపల్లిలో పింఛన్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

నరసరావుపేట, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలో సామాజిక పింఛన్లను ఠంచన్‌గా పంపిణీ చేస్తు న్నది. డిసెంబరు నెలకు సంబంధించి పింఛన్లను ఒక రోజు ముందుగానే శనివారం పంపిణీ చేశారు. డిసెంబరు 1వ తేదీ ఆదివారం సెలవుదినం కావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. తెలవారుతుండగానే లబ్ధిదారుడి ఇంటి తలుపుతట్టి మరీ నగదును సచివాలయ సిబ్బంది అందజేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా శనివారం ఉదయం 5 గంటలకు పింఛన్ల పంపిణీ ని ప్రారంభించారు. ఆ సమయంలో సర్వర్ స్పీడ్‌గా రెస్పాన్స్ కావడంతో చకాచకా పంపిణీని చేపట్టారు. సచివాలయ, ఇతర ఉద్యోగులు పింఛన్ల పంపిణీలో భాగస్వామలయ్యారు. ఒక్క రోజులోనే 94.5 శాతం పంపిణీ జరిగింది 2,74,209 మంది పింఛన్‌దారులు ఉండగా 2,59,132 మందికి పంపిణీ చేశారు. పింఛన్‌దారులకు రూ.110.76 కోట్లు నగదు పంపిణీ చేశారు. ఒక్క రోజు ముందే పింఛన్ పంపిణీ చేయడంతో లబ్ధిదారులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. గత నెలలో పింఛన్ తీసుకోలేకపోయిన వారికి రెండు నెలలు కలిపి రూ.8 వేలు అందించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇకపై మూడు నెలలకు ఒకసారి కూడా మొత్తం పింఛన్‌ని తీసుకోవచ్చని సచివాలయాల సెక్రెటరీలు తెలిపారు. కాగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఠంఛన్‌గా ప్రతీ నెలా ఒకటో తేదీ, ఒకవేళ ఆ రోజు సెలవు అయితే ముందురోజే పింఛన్ పంపిణీ చేస్తుండటంపై పెన్షనర్లు ఆనందోత్సాహాలు వ్యక్తపరుస్తు న్నారు. గతంలో ఒకటో తేదీ సెలవు వస్తే తర్వాత తేదీకి వాయిదా వేసేవారని, దాంతో అనేక ఇబ్బందులు పడేవారమని చెప్పారు.

- సీఐడీ కార్యాలయాన్ని పరిశీలించిన దర్యాప్తు అధికారి, ప్రకాశం ఎస్పీ దామోదర్

రఘురామ కేసు దర్యాప్తులో కదలిక

8

3వరకు రాయగడ ఎక్స్‌ప్రెస్ విజయనగరం వరకే

- ప్రారంభమైన వీరారాధన ఉత్సవాలు
- వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన వీరాచారవంతులు

రక్తికట్టిన రాచగావు



ఎర్రజెండాను ఎగురవేస్తున్న పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవఅయ్యవారు



అలంకరించిన బ్రహ్మనాయుడు నృసింహకుంతం

6

అధికారుల గైర్హాజరుపై జడ్పీ ఆగ్రహం

- కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్న సీఈవో
- 2024-2025 వార్షిక సవరణ బడ్జెట్‌కు ఆమోదం

ఐఆర్‌ఈఎఫ్ కళాశాల బస్సు దగ్ధం

- డ్రైవర్ అప్రమత్తతతో బస్సులో 30 మంది విద్యార్థులు క్షేమం



వర్సిటీలో పర్యటిస్తున్న ఉన్నత విద్యా మండలి చైర్మన్ రామ్మోహన్‌రావు, కార్యదర్శి భరత్‌గుప్తాలు

విద్యార్థినుల ఆందోళనపై త్రిసభ్య కమిటీ

- తక్షణం స్పందించిన ప్రభుత్వం.. విచారణకు ఆదేశాలు
- నేటి మధ్యాహ్నం 2 గంటలకు బహిరంగ విచారణ
- వర్సిటీ వసతి గృహ హెడ్‌కుక్, కుక్‌ల సస్పెన్షన్

పెద కాకాని, నవంబ రు 30 (ఆంధ్రజ్యోతి): భోజనంలో పురుగులు, కప్పలు, జర్రెలు వస్తున్నా యని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో విద్యా ర్థినులు శుక్రవారం రాత్రి చేపట్టిన ఆందోళనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. సీఎం ఆదేశాలతో ఉన్నత విద్యా మండలి చైర్మన్ రామ్మోహన్‌రావు శని వారం వర్సిటీలో పర్యటిం చారు. విద్యార్థినుల వసతిగృహం, మెస్ గదులు, భోజనశాలను కూడా ఆయన తనిఖీ చేశారు. వర్సి టీలోని ఉదంతంపై తక్షణమే విచారణ చేపట్టాలని త్రిసభ్య కమిటీని శనివారం నియమించింది. వాస్త వాలను విచారించి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు కమిటీలోని అధికారులు తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, గుంటూరు డీఎస్‌వో పద్మజ, జిల్లా ఫుడ్‌సేఫ్టీ అధికారి రవీందర్ రెడ్డి శనివారం వర్సిటీలో పర్యటించారు. తొలుత వీసీ చాంబర్‌లో గంగాధర రావుతో సమావేశమ య్యారు. అనంతరం విద్యార్థినుల వసతి గృహాలకు వెళ్లి భోజనశాల, వంటగదులు, మరుగు దొడ్లను పరిశీలించి విద్యార్థి నులతో మాట్లాడారు. విద్యా ర్థినులు వారి సమస్యలను అధికారులకు తెలిపారు. భోజనం అపరిశుభ్రంగా ఉంటుందని, రుచి, సుచి లేకుండా ఉండటం వల్ల తినలేక పోతున్నామని చెప్పారు. వసతి గృహాల నిర్వహణ సరిగా లేదని, పరిసరాలు అపరిశుభ్రం గా ఉంటున్నాయని ఫిర్యాదు చేశారు. పిల్లులు ముట్టిన పాలు, పెరుగును వడ్డిస్తున్నారని తెలి పారు. నాణ్యతలేని ఆహార పదార్థాలు, కల్తీ నూనెలు, నాసిరకం సరుకులు వంటకు వాడుతున్నారన్నారు. వర్సిటీలో విద్యార్థినుల ఇబ్బందులు, వారి సమస్యలు తెలుసుకునేందుకు ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు విద్యార్థినుల వసతి గృహంలోని రీడింగ్ రూమ్‌లో విచారణ చేపట్టనున్నట్లు విచారణ అధికారి, తెనాలి సబ్ కలెక్టర్ సంజనాసిన్హా విలేకరులకు తెలిపారు. మీడియాతో ఆమె మాట్లాడుతూ విద్యార్థునుల ఆందోళనల నేపథ్యంలో వారి ఇబ్బందులు, సమస్యలను తెలుసుకునేందుకు బహిరంగ విచారణను చేపడుతున్నామన్నారు. గతంలో అనేక మార్లు ఫిర్యాదులు చేసినా వర్సిటీ ఉన్నతాధికారులు పట్టించుకోలేదని విద్యార్థినులు ఫిర్యాదు చేశారని తెలిపారు. పై విషయాలన్నిటిపై విద్యార్థినుల అభిప్రాయాలను తెలుసుకుని సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. కమిటీ వెంట గుంటూరు ఆర్డీవో కమ్మ శ్రీనివాసరావు, పెదకాకాని తహసీల్దార్ కృష్ణకాంత్, ఇతర అధికారులు ఉన్నారు.

సిబ్బందిపై వేటుతో సరి

వర్సిటీలోని మెస్‌లో తయారు చేసే భోజనంలో పురుగులు రావడం, వంట అశుభ్రంగా ఉండటంపై స్పందించిన వర్సిటీ అధికారులు విద్యార్థినుల వసతి గృహ హెడ్ కుక్, కుక్ లను సస్పెండ్ చేశారు. చీఫ్ వార్డెన్ వెంకటరత్నంపై ఎలాం టి చర్యలు తీసుకోకుండా సిబ్బందిపై చర్యలు తీసు కోవడం ఏమిటని వర్సిటీ వర్గాలు ఆశ్చర్య పోతున్నాయి.



వర్సిటీలో విద్యార్థినుల హాస్టల్లో పరిశీలన చేస్తున్న తెనాలి సబ్ కలెక్టర్ సంజన సిన్హా

జుత్తుపై రూ.60వేల కోట్ల వ్యాపారం

- ఐఏడీవీఎల్ సైంటిఫిక్ సెషన్‌లో 'ఆశ్రమ్' ప్రొఫెసర్ సుబ్బారావు

గుంటూరు మెడికల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా జుత్తుపై ఏటా రూ.60వేల కోట్ల వ్యాపారం జరుగు తున్నట్లు అల్లూరి సీతారామరాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఆశ్రమ్) డీవీఎల్ ప్రొఫెసర్ డీ సుబ్బారావు తెలిపారు. శనివారం గుంటూరులో ప్రారంభమైన ఏపీ చర్మవ్యాధుల వైద్యనిపుణుల సంఘం 43వ వార్షిక సదస్సులో 'ట్రైకాలజీ క్లినిక్‌లో నా అనుభవాలు' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. తొలుత ఐఏడీవీఎల్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మజుందార్ షినోయ్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో సదస్సును ప్రారంభించారు. అనంతరం జరిగిన సైంటిఫిక్ సెషన్‌లో ప్రొఫెసర్ సుబ్బారావు, సీ శోభనాద్రి స్మారక ప్రసంగంలో మాట్లాడారు. జుత్తు తెల్లబడితే నలుపుగా మార్చుకునేందుకు వాడే డయ్యర్ల నుంచి జుత్తును కొత్తగా మొలిపించే పీఆర్‌పీ చికిత్సల వరకు ఏటా వేల కోట్ల వ్యాపారం సాగుతున్నట్లు తెలిపారు. షుగర్, బీపీ, థైరాయిడ్ వంటి వ్యాధుల వల్ల స్త్రీల్లో, మగవారిలో జుత్తు రాలడం వంటి సమస్యలు ఏర్పడతాయన్నారు. చర్మవ్యాధుల వైద్యనిపుణుల సంఘం (ఐఏ డీవీఎల్) జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మజుందార్ షినోయ్ మాట్లాడుతూ కొవిడ్ మహమ్మారి తర్వాత పలు రకాల కొత్త ఫంగల్ వ్యాధులు వెలుగు చూస్తున్నట్లు తెలిపారు. ఫంగస్‌లు మ్యుటేషన్లకు గురై తీవ్రమైన కొత్త వ్యాధులను కలిగిస్తున్నాయని చెప్పారు.

కృత్రిమ మేథతో అద్భుతాలు..

ఆధునిక కృత్రిమమేథ సాంకేతిక పరిజ్ఞానం చర్మవ్యాధుల వైద్యరంగంలోనూ ప్రవేశించి అద్భుతాలు చేస్తున్నట్లు ఎయిమ్స్, న్యూఢిల్లీకి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ సోమేష్ గుప్తా తెలిపారు. స్కిన్ జీపీటీ, చాట్ జీపీటీ వంటివి విరివిగా వినియోగించే రోజులు దగ్గరలోనే ఉన్నట్లు తెలిపారు. ఐఏ డీవీఎల్ జాతీయ సెక్రటరి డాక్టర్ భూమేష్ కుమార్ కటకం మాట్లాడుతూ ఆరోగ్యకరమైన చర్మమే ఆరోగ్యకరమైన దేహమన్నారు. కార్యక్రమంలో ఏపీ చర్మవ్యాధుల వైద్య నిపుణుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ అత్తోట కవిత, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జే సౌజన్య, సైంటిఫిక్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ కేపీ సీతారామ్, డాక్టర్ నిరుపమ, డాక్టర్ కే నాగేశ్వరరావు, డాక్టర్ టీఎస్ మోహన్‌రావు తదిత రులు పాల్గొన్నారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ పరిశీలకులు డాక్టర్ డీఎస్ ఎస్ శ్రీనివాస ప్రసాద్ వ్యవహరించారు. మెడికల్ పీజీ విద్యార్థులకు క్విజ్‌పోటీలు నిర్వహిం చారు. మెడికల్ పీజీ విద్యార్థులకు పోస్టర్ ప్రజంటేషన్ పోటీలు నిర్వహిస్తు న్నారు.



ప్రొఫెసర్ సుబ్బారావును సన్మానిస్తున్న వైద్యులు

ముందస్తుగానే పింఛన్లు పంపిణీ

● కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో పెమ్మసాని, లావు, ప్రత్తిపాటి, మానం వెంకటేశ్వర్లు

చిలకలూరిపేట అర్బన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సుబ్బయ్యతోట ప్రాంతంలో పలువురు వృద్ధులకు, వితంతువులకు ఇళ్లకు వెళ్లి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పింఛన్ నగదును లబ్ధిదారులకు అందించారు. శనివారం పట్టణంలోని పలు కార్యక్రమాలకు హాజరైన కేంద్ర మంత్రి చంద్రశేఖర్ ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ 1వ తేదీ రాక ముందే ఆదివారాన్ని దృష్టిలో ఉంచుకొని ఒక రోజు ముందే పింఛన్లు పంపిణీ చేశామని, అలాగే మూడు నెలల పింఛన్ ఒక్కసారే ఇవ్వటం ఈ ప్రభుత్వానికి పేదల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. రూ.4 వేలకు పింఛన్‌ను పెంచటం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని పలువురు లబ్ధిదారులు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చిలకలూరిపేట మండలంలోని మానుకొండవారిపాలెం గ్రామంలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పలువురికి పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, కో-ఆపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహణ కార్యదర్శి షేక్ కరిముల్లా, నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త తోట రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోని కేజీబీవీలలో సైన్స్ ల్యాబ్‌ల ఏర్పాటు



దేవానందరెడ్డి

సత్తెనపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని అన్ని కేజీబీవీలలో సైన్స్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయనున్నట్టు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల రాష్ట్ర కార్యదర్శి దేవానందరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 352 కేజీబీవీలలో లక్షా ఆరు వేల మంది విద్యార్థులు ఆరు నుంచి ఇంటర్ వరకు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. 14వేల మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారన్నారు. పంచతంత్ర ప్రణాళిక ద్వారా 10వ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు ఇప్పటి నుంచే ఉపాధ్యాయులు ఒక ప్రణాళిక ప్రకారం కృషి చేస్తున్నారన్నారు. సిలబస్ పూర్తయిందని, ఏ రోజు ఏం చదవాలి అనే దానిపై ఉపాధ్యాయులకు ప్రత్యేక ప్రణాళికను అందించామన్నారు. గతేడాది 10వ తరగతిలో విద్యార్థులు 88 శాతం ఉత్తీర్ణత సాధించారని, ఈ సంవత్సరం నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించామన్నారు. అన్ని కేజీబీవీలలో రాష్ట్ర వ్యాప్తంగా 22వేల మంది ఇంటర్ విద్యార్థులు ఉన్నారన్నారు. వీరు కూడా నూటికి నూరుశాతం పరీక్షల్లో ఫలితాలు సాధించేలా ప్రణాళిక రూపొందించి చదివిస్తున్నామన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

అమరావతి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) మండల పరిధిలోని ఎండ్రాయి చివారు ప్రాంతం కర్లపూడి వడ్డమాను డొంక సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లగా సుమారు 20రోజులకు పైగా మృతి చెందినటువంటి కుళ్లిపోయిన మృతదేహం ఉంది. మృతదేహంపై ఉన్న బట్టలు కూడా గుర్తుపట్టలేనంతగా నల్లగా మారిపోయాయి. వ్యక్తి మృతికి సంబంధించి పూర్తి ఆధారాలు సేకరించేందుకు గుంటూరులోని మార్చురీకి తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సాగర్ నీటి సమాచారం

మాచర్ల రూరల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం శనివారం నాటికి 588.00 అడుగులు ఉంది. ఇది 306.10 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9274 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 5087 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 20,909 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2400, ఎల్ఎల్‌సీ ద్వారా 300 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్ 37,970 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 37,970 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : పులిచింతల ప్రాజెక్టులో శనివారం 41.75 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 8,585 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ప్రాజెక్టు వద్ద పవర్ జనరేషన్ ద్వారా నాలుగు వేల క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల అవుతుంది.

ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాదె సుబ్బారెడ్డి ఆకస్మిక మృతి



తాడేపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాదె సుబ్బారెడ్డి (78) శనివారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. యథావిధిగా శనివారం ఉండవల్లిలో కృష్ణానది వద్ద ఈతకు వెళ్లిన సుబ్బారెడ్డి గుండెనొప్పి రావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, మాజీ కార్యదర్శి మధు, సుబ్బారెడ్డి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కాగా సుబ్బారెడ్డి మృతదేహాన్ని ఎన్నారై వైద్య విద్యార్థుల పరిశోధన కోసం ఇవ్వడానికి, కళ్లను హైదరాబాద్‌లోని ఎల్‌వీఆర్ కంటి ఆసుపత్రికి ఇవ్వడానికి కుటుంబసభ్యులు నిర్ణయించారు. సుబ్బారెడ్డి మృతి పట్ల సీపీఎం నేతలు సీహెచ్ బాబూరావు, జొన్నా శివశంకర్, పాశం రామారావు, ప్రజాసంఘాల నేతలు, ప్రజానాట్యమండలి కళాకారులు సంతాపం వ్యక్తం చేశారు.



ఉద్యోగావకాశాలు

➺ గుంటూరు సిటీలోని కొత్తపేటలో పనిచేయుటకు వాచ్‌మెన్ కావలెను (భార్య భర్తకు వసతి సౌకర్యం కలదు). సంప్ర॥ 98661 32826, 94411 21025
AJG-203736

➺ గుంటూరు, లక్ష్మీపురంలోని ప్రముఖ సెలూన్ షోరూంలో పనిచేయుటకు అనుభవం గల మరియు బిగినర్ Hair Dressers & బ్యూటీషియన్స్ కావలెను. Ph : 99901 77222.
AJG-210095

➺ Wanted full time Women Physiotherapist (Married) to teach in Physiotherapy College near Guntur. Contact: 81216 35467, Email: vcp@cgcindia.org
AJG-203766

➺ Wanted Women Librarian with MLISC (Married) For Junior College near Guntur. Computer Knowledge Compulsory. Salary-12000, Contact: 8121635467, Email: vcp@cgcindia.org
AJG-203767

➺ గుంటూరు నందు గల ప్రముఖ NGO సంస్థ నందు పనిచేయుటకు డ్రైవర్లు (Married) కావలెను. (ఆటో ట్రాన్స్ మిషన్స్) నందు అనుభవం కలిగివుండవలెను. శాలరీ : 17500, Contact No : 90528 94234.
AJG-203768

➺ గుంటూరు, బ్రాడీపేట 4/14వ లైన్ లోని శ్రీరామ మెడికల్స్ రిటైల్ షాపులో సేల్స్ బాయ్స్ కావలెను. లోకల్ మరియు అనుభవమున్న వారికి ప్రాధాన్యత. వ: 40 సం॥లోపు. సంప్ర॥ 9849 88 8860.
AJG-203763

➺ గుంటూరు సిటీ బృందావన్ గార్డెన్స్ నందు ప్రముఖ కార్పొరేట్ రెస్టారెంట్‌లో పనిచేయుటకు కెప్టెన్-2, స్టీవార్డ్స్ (M/F) -5, కావలెను. మంచి జీతము, 1 సంవత్సరం అనుభవం కలవారు మాత్రమే సంప్ర॥ 9573268961, 6281177373.
AJG-203277

➺ బైటానిక్ శారీస్ & రెడీమేడ్ షోరూంలోకి సూపర్‌వైజర్, సేల్స్‌మెన్స్, హెల్పర్స్ కావలెను. జీతం : 10,000/-ల నుండి 20,000/- ల వరకు. జిన్నా టవర్ సెంటర్ దగ్గర, గుంటూరు. 0863-2210927
SSD-1369

➺ ప్రముఖ క్లాత్ షోరూమ్ గుంటూరులో పనిచేయుటకు అనుభవము కలిగిన సేల్స్ స్టాఫ్ M/F మరియు హెల్పర్స్ కావలెను. గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత. మంచి జీతం : 98494 14145
AD-53

➺ గుంటూరు సమీపంలో చౌడవరం, అడ్డంకి సమీపంలో కుంకపాడులో గల కళ్యం టెక్స్‌టైల్స్‌లో సెక్యూరిటీ గార్డ్స్, హెడ్ గార్డ్స్ కావలెను. ఉచిత వసతి సబ్సిడీ భోజన సదుపాయం. వెంటనే సంప్రదించండి. సెల్ : 98480 91341, 93461 76356
RK-1854

➺ గుంటూరు, పేరేచర్ల పరిసర ప్రాంతాలలోని ప్రముఖ హాస్పిటల్స్, పారిశ్రామిక సంస్థలు, మిల్క్ డెయిరిలో మా సంస్థ అయిన సత్యా ఇన్వెస్టిగేషన్ & సెక్యూరిటీ సర్వీసెస్ తరుపున పనిచేయుటకు అనుభవం ఉన్న సెక్యూరిటీ సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సూపర్ వైజర్స్ అర్హతలు : 30-45 సం॥, ఇంటర్ / డిగ్రీ, ఎత్తు 05'-06''పైన. రిటైర్డ్ ఆర్మీ పారా మిలటరీ వారికి ప్రాధాన్యత. గార్డ్ అర్హతలు: 23-45సం. 10th, ఎత్తు : 05'-05''పైన. లేబర్ యాక్ట్ ప్రకారం జీతం. ఆసక్తి గల వారు ఉ॥ 11 గం. నుండి మీ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్ర॥ బృందావన్ గార్డెన్స్, SBI ప్రక్కన, గుంటూరు. సంప్ర॥ 70951 25556, 0863-2951838.
NAM-303

➺ సూపర్వైజర్ కావలెను. గోడౌన్, మెటీరియల్, అకౌంట్స్ చూసుకొనుటకు అనుభవం గల సూపర్వైజర్ కావలెను. ఏరియా చిలువూరు, వడ్లపూడి దగ్గర. ఫోన్ : 7702533555.
AJH-002965

అమ్మకము

➺ గుంటూరు సిటీ, అంకిరెడ్డిపాలెం, NH-16 & ఇన్నర్ రింగ్‌రోడ్, జంక్షన్ హైవే గార్డెన్స్‌లో గజం 16500, హౌసింగ్ బోర్డు ఎక్స్‌టెన్షన్ కొత్తహౌస్ 50ల, అగతవర్పాడు 3 ఫ్లోర్స్ హౌస్ 75ల. సంప్ర॥ 99669 60009.
AJG-203700

➺ పొలంలో మందు పిచికారీ చేసే స్ప్రేయర్ పంపులను తయారు చేసే ట్రేడ్ మార్క్ కంపెనీ యొక్క టెక్నాలజీ అమ్మకానికి ఉంది. బ్యాటరీ పంప్- ULV టెక్నాలజీ, ఓల్డ్ మెషినరీ, మౌల్డింగ్ డై-టూల్స్-ప్రొడక్షన్ - సేల్స్ - రా మెటీరియల్ సప్లయర్ లిస్ట్‌తో సహా. వివరాలకు సంప్ర॥ 9909907588
AJG-203281

➺ తిరుపతి జిల్లా ఓజిలి మండలం ఆర్మేనుపాడు గ్రామంలో 133 ఎకరముల పండ్లతోట అమ్మకమునకు కలదు. సంప్ర: 94401 83778
AJN-193455

రియల్ ఎస్టేట్

➺ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా, మరెక్కడైన అ॥కొ॥ జనచైతన్య మా ప్రత్యేకత. సంప్ర॥ 73823 96677.
AA-45

బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్

➺ పే సింగ టైలింగ్ పీక మిస్త్ర ఫ్లాష మిషన్ వివిధ అదిగ నేలు ప్రకారం కీసుకొని పూర్తి కాంట్రాక్ట్ పద్ధతిలో గవర్నమెంట్ అప్రోవల్ మరియు బిల్ వ్యాపారులకు అన్ని రకాల కన్‌స్ట్రక్షన్ చేయుదుము. వివరాలకు సాయి గురు దత్త బిల్డర్స్, 7/8, అరండల్‌పేట, గుంటూరు. సెల్ : 93907 65477, 99510 22982
RK-1872

ఇల్లు అమ్మకము

➺ తెనాలి తాలూకా, దుగ్గిరాల లోని, గణేష్‌పురం తిరుపతమ్మ గుడి వెనుక వైపున 3 సెంట్ల స్థలంలో నిర్మించిన 2 పోర్షన్‌ల బిల్డింగ్ (ఈస్ట్ ఫేస్) అమ్మకం. సంప్ర : 98488 21475
AJB-194347

ఇల్లు అమ్మకం

➺ 30X55, 184 గజములు, ఉత్తరం ఫేస్, 2 బిల్డింగ్‌లు కలిగిన స్థలం, అమ్మకానికి కలదు. (హాస్పిటల్, స్కూల్, హాస్టల్‌కి అనుకూలం) ప్రస్తుతం 5 కాపురాలు నివాసం ఉన్నారు. గుంటూరు, కొత్తపేట శివాలయం ఎదురు వీధి, 12-14-7, రాఘవేంద్ర హాస్పిటల్ దగ్గర, సంప్ర॥ 99855 11611.
AJG-191843

బిల్డింగ్ డిమాలిష్

➺ పాత బిల్డింగ్స్, పెంకుటిళ్ళు, రేకుల షెడ్లు, పగలకొట్టబడును మరియు పాత కలప, ఐరన్ రేకులు, సిమెంట్ రేకులు కొనబడును. ఫోన్ : 9849481424, 80746 77449.
AJG-203666

➺ పాత బిల్డింగ్‌లు, రేకుల షెడ్‌లు, పెంకుటిల్లు, పగుల గొట్టి, నేలమట్టం చేసి ఇవ్వబడును. పాత కలప, దర్వాజాలు, కిటికీలు, రేకులు కొనబడును. సంప్ర॥ 9573932108.
RK-1827

➺ పాత బిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగుల గొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 97032 90782, 9700442419
AA-47

FLAT FOR SALE

➺ గుంటూరు, సిద్ధార్థ నగర్ 1/2, స్కేటింగ్ గ్రౌండ్, Opp. KLP School, శ్రావణ్ ఎన్‌క్లేవ్ Ready to Move 3BHK 2050 Sft. ఫుల్ ఫినిష్ & సెంట్రల్ A.C, సంప్ర॥ 88973 93868, 90001 83217.
RK-1849

➺ గుంటూరు, ఇన్నర్‌రింగ్ రోడ్డు, భగత్‌సింగ్ బొమ్మ దగ్గరలో రెడీ టూ ఆక్యుపై 3BHK 2300 Sft. డ్యూప్లెక్స్ 2BHK 1150 Sft. ఫుల్లీ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ అమ్మకం. సంప్ర॥ 9490960449.
AA-39

అద్దెకు

➺ బృందావన్ గార్డెన్స్ 3వ లైన్, స్పెన్సార్స్ సూపర్ మార్కెట్ ప్రక్కన తూర్పు ఫేస్ 1st ఫ్లోర్ 15 వెడల్పు X 60 లోతు 900 Sq.f. ఇల్లు, ఆఫీస్‌లకు కమర్షియల్ పర్పస్ అద్దెకు కలదు. సంప్ర॥ 9441033069.
AJG-203727

స్థలం అమ్మకము

➺ 3 Acra, 65 cents, Acra 3cr. Tadiakonda, Badapuram, Guntur near AMARAVATHI. Contact. 8121572372
AJV-204958

బిల్డింగ్ అమ్మకము

➺ తెనాలి మండలం, సంగం జాగర్లమూడిలో 154 గజాలలో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న కొత్త బిల్డింగు అమ్మకమునకు కలదు. సంప్ర॥ 9949619655, 9292453773.
AJG-203043

➺ పర్ణిక నివాస్, ఇన్నర్ రింగ్ రోడ్, రైల్వే గేటు దగ్గర, అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్‌తో 2 BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ 42 లక్షలకే. సంప్ర॥ 9848110543, 8885566086
AJV-4341

TOURS & TRAVELS

➺ మహాదేవ టూర్స్ : కాశీ యాత్ర 17/2, 2/3, ముక్తినాథ్ 14/3, ఛార్ ధాం 4/5 : సంప్రదించండి : 9676637578
AJH-1386

లీకేజీ సమస్యలా?

➺ బాత్ రూమ్ లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్ క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్‌క్రాక్స్ ఎటువంటి లీకేజీలైనా 100% గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. సంప్ర॥ 9642458892
AJG-203733

చెదల నివారణ

➺ చెదపురుగులు, బొద్దింకల నివారణ 5 సం॥ గ్యారంటీ. AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నం బజారు, గుంటూరు. ఫోన్ : 8978672824, 9848131213
AA-46

EDUCATION

➺ లాంగ్ టర్మ్ కోచింగ్ ఫర్ EAPCET-2025 (AP&TS), అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. ఇంటర్ ట్యూషన్స్ చెప్పబడును. శ్రీ దివ్య ఇన్‌స్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. సెల్ : 73967 55801.
NAM-308

మీ సర్టిఫికేట్స్ పోయినవా?

➺ మీరు పోగొట్టుకున్నా / కాలిన / చిరిగిన 10, ఇంటర్, డిగ్రీ మొ॥ సర్టిఫికెట్స్ తెప్పించబడును. సర్టిఫికెట్స్ కరెక్షన్ & పేరు మార్పిడికి గైడెన్స్, స్టూడెంట్స్ సర్వీస్ సెంటర్, గుంటూరు. సెల్ : 98491 85616.
AJG-203751

వంటలో నాణ్యతా లోపాలు

● ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య రామ్మోహన్‌రావు



వర్సిటీలో అపరిశుభ్రంగా ఉన్న పరిస్థితిని పరిశీలిస్తున్న అధికారులు

పెదకాకాని, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): వర్సిటీలోని విద్యార్థినుల హాస్టల్లో చేస్తున్న వంటలో నాణ్యత లోపాలు ఉన్నాయని ఉన్నత విద్యా మండలి చైర్మన్ రామ్మోహన్‌రావు తెలిపారు. వర్సిటీలో విద్యార్థినుల ఆందోళనపై సమగ్ర విచారణ జరిపేందుకు సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు వర్సిటీకి వచ్చారు. శనివారం వర్సిటీలోని విద్యార్థినుల హాస్టల్ గదులు, మెస్ రూమ్‌లను పరిశీలించారు. విద్యార్థినిలకు సంబంధించిన భోజనశాలను కూడా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మీడియాతో మాట్లాడుతూ విద్యార్థినుల భోజనశాలలో అపరిశుభ్ర పరిస్థితులు ఉన్నాయన్నారు. దీనినే ప్రాథమిక విచారణ కింద చేపట్టి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి కార్యదర్శి భరత్ గుప్తా, గుంటూరు ఆర్డీవో కమ్మ శ్రీనివాసరావు, పెదకాకాని తహసీల్దార్ కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అన్నంలో కప్పలు.. జెర్రులు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో విద్యార్థినుల హాస్టల్లో అధ్వాన పరిస్థితులు నెలకొన్నాయి. భోజనం బాగోటలేదనీ, అన్నంలో పురుగులు, జెర్రులు, ఈగలు ఉంటున్నాయని విద్యార్థినులు 20 రోజుల క్రితమే వర్సిటీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అయినా వారి గోడు పట్టించుకోలేదు. పైగా ఎవరైతే ఫిర్యాదు చేశారో వారిపై వర్సిటీ ఉన్నతాధికారులు వేధింపులకు పాల్పడుతున్నారని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. రెండు రోజులుగా భోజనం సక్రమంగా లేదని పస్తులు ఉంటున్నారు. గత్యంతరం లేక విద్యార్థినులు ఆందోళన బాట పట్టాల్సి వచ్చిందని ఆవేదన చెందుతున్నారు. ఆదివారం ప్రభుత్వ విచారణ కమిటీ ముందు విచారణకు సైతం విద్యార్థినులు ఎవరూ హాజరు కావద్దని, కొంతమంది మాత్రమే వచ్చి అంతా బాగా ఉందని చెబుతారనీ, ఎవరైతే మా ఆదేశాలు పాటించకుండా వ్యవహరిస్తారో వారిని అన్ని విధాలుగా పరీక్షలు తప్పిస్తామని ఉన్నతాధికారి బెదిరిస్తున్నట్లు విద్యార్థినులు వాపోతున్నారు. నేడు తెనాలి సబ్ కలెక్టర్ సంజన సిన్హా ఆధ్వర్యంలో జరగనున్న బహిరంగ విచారణకు వర్సిటీలోని హాస్టల్ విద్యార్థినులు ఎవరూ హాజరు కావద్దని ఆయా విభాగ అధిపతులు విద్యార్థినులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. దీంతో కమిటీ ముందు వాస్తవాలు వెల్లడించేందుకు వెనకడుగు చేస్తున్నట్టు తెలిసింది.

బయట ఆహారం కోసమే ఆందోళన

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో భోజనం బాగోలేదు అని విద్యార్థులు ఆందోళన చేపట్టారనీ, అందుకు ప్రధాన కారణం బయట ఫుడ్‌కు అనుమతి ఇవ్వమంటున్నారని వర్సిటీ వీసీ ఆచార్య కె.గంగాధర్‌రావు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బయట ఫుడ్ కోసమే విద్యార్థినులు ఆందోళన చేపడుతున్నారని ఆయన తెలిపారు. అయితే బయట ఆహారానికి కూడా అనుమతిస్తున్నామని, ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 8:30 వరకు మాత్రమే అనుమతి ఇస్తామన్నారు. అది కూడా పార్సిల్ తెచ్చిన వారిని లోపలికి అనుమతి ఇవ్వకుండా, కేవలం గేటు వద్ద సెక్యూరిటీ వారికి అందజేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థినిలు చెబుతున్నట్లు భోజనంలో పురుగులు వచ్చినట్లు మా వద్ద కూడా సాక్ష్యాలు ఉన్నాయని, కానీ జెర్రీలు, కప్పలు వచ్చినట్లు ఆధారాలు లేవన్నారు.

విజ్ఞాన్ వర్సిటీలో ముగిసిన జాతీయస్థాయి సదస్సు

● పోటీల్లో విజేతలకు బహుమతుల పంపిణీ



గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఆచార్య సూర్యసారథి బోస్

గుంటూరు(విద్య), నవంబరు 30(ఆంధ్రజ్యోతి): అప్‌సైక్లింగ్ సహాయంతో ప్లాస్టిక్‌ను క్రియేటివ్‌గా మార్చి అధిక విలువ కలిగిన వస్తువులుగా తయారు చేయడం వలన పర్యావరణానికి మేలు చేయడమే కాకుండా, ఆర్థిక వ్యవస్థకు కూడా దోహదం చేస్తుందని ఐఐఎస్సీ బెంగళూరులోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్ ఆచార్య సూర్యసారథి బోస్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ, మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, సెర్బ్ ఇండియా ఏఎన్ఆర్ఎఫ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో 'ఫ్రాంటియర్స్ ఇన్ పాలిమర్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎన్‌సీఎఫ్‌పీఎస్‌టీ-2024)' అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించిన జాతీయస్థాయి సదస్సు శనివారం ముగిసింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య సూర్యసారథి బోస్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రీసైక్లింగ్, అప్‌సైక్లింగ్ వలన ప్లాస్టిక్ వ్యర్థాలను తిరిగి ఉపయోగించి సమీప ప్రదేశాలను శుభ్రంగా ఉంచే అవకాశం ఉందన్నారు. మరో ముఖ్యఅతిథిగా హాజరైన పూణెలోని హెచ్ఈఎంఆర్ఎల్ డీఆర్‌డీవో సైంటిస్ డాక్టర్ ఎస్.రాధాక్రిష్ణన్ మాట్లాడుతూ హైఎనర్జీ మెటీరియల్స్‌లో రసాయన సంక్లిష్టతలు గుణాత్మకంగా డిజైన్ చేయడం ద్వారా తక్కువ పరిమాణంలో ఎక్కువ శక్తిని విడుదల చేయగల సామర్థ్యం ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో వేలూరులోని తిరువల్లువర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ రీసెర్చ్ డైరక్టర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ ప్రొఫెసర్, హెడ్ కే.దినకరన్, హైదరాబాద్‌లోని ఐఐసీటీ సైంటిస్ట్ డాక్టర్ కేఎస్ఎన్.రాజు, విశాఖపట్నంలోని ఐఐపీఈ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్ గుప్త చందలూరి, విజ్ఞాన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐఆర్ఈఎఫ్ కళాశాల బస్సు దగ్ధం

● బస్సులో 30 మంది విద్యార్థులు
● డ్రైవర్ అప్రమత్తతతో క్షేమం
● ఊపిరి పీల్చుకున్న తల్లిదండ్రులు



గూడవల్లివద్ద దగ్ధమవుతున్న కళాశాల బస్సు

రేపల్లె-చెరుకుపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): షార్టుసర్క్యూట్ కారణంగా ఐఆర్ఈఎఫ్ కళాశాలకు చెందిన నర్సింగ్ విద్యార్థులు ప్రయాణిస్తున్న బస్సు చెరుకుపల్లిమండలం గూడవల్లి వద్ద దగ్ధమైంది. డ్రైవర్ అప్రమత్తమై బస్సులో ఉన్న 30 మంది విద్యార్థులను సురక్షితంగా బయటకు దింపారు. దీంతో పెనుప్రమాదం నుంచి బయటపడ్డామంటూ విద్యార్థినులు కన్నీటి పర్యంతమయ్యారు. రేపల్లె పట్టణంలోని 19వ వార్డులోని ఐఆర్ఈఎఫ్ (ఇండియన్ రూరల్ ఇవాంజికల్ ఫెలోషిప్)కు చెందిన కళాశాల బస్సు శనివారం ఉదయం నర్సింగ్ విద్యార్థులకు రాత పరీక్షల నిమిత్తం గుంటూరుకు బస్సులో బయలుదేరారు. ఈ బస్సులో 30 మంది విద్యార్థినులు ఉన్నారు. గూడవల్లి సమీపంలోకి వచ్చేసరికి బస్సులో పొగలు కమ్మేయ్యటంతో డ్రైవర్ మేరుగశ్యామ్ అప్రమత్తమై బస్సును పక్కకు ఆపి విద్యార్థులను కిందకు దింపారు. బస్సులో ఒక్కసారిగా శబ్దం వచ్చి మంటలు చెలరేగాయి. స్థానికులు గోగినేని కృష్ణ, రావిపాటి సీతారామయ్య మరికొందరు స్థానికులతో కలసి బస్సులో మంటలను ఆర్పడానికి తీవ్రంగా ప్రయత్నించారు. ఇంతలో రేపల్లె నుంచి ఫైర్ ఇంజన్ రావటంతో ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. బస్సులో ప్రయాణిస్తున్న నర్సింగ్ విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. సమాచారం తెలిసిన విద్యార్థినుల తల్లిదండ్రులు గూడవల్లికి చేరుకుని తమ పిల్లలను చూసుకుని ఊపిరి పీల్చుకున్నారు. కండీషన్‌లోలేని బస్సులు తిప్పటం వలనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, కనీస మరమ్మతులు నిర్వహించకుండా 30 మందిని ఎక్కించుకుని గుంటూరు తరలించటం యాజమాన్యం నిర్లక్ష్య ధోరణియేనని విద్యార్థినుల తల్లిదండ్రులు ఆరోపించారు. సాంకేతిక లోపాలు, షార్టుసర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి ఉండవచ్చని ఫైర్ ఆఫీసర్ సాంబశివరావు తెలిపారు. దీనిపై చెరుకుపల్లి ఎస్ఐ అనిల్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

అధికారుల గైర్హాజరుపై జడ్పీ ఆగ్రహం

● కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్న సీఈవో
● 2024-2025 వార్షిక సవరణ బడ్జెట్‌కు ఆమోదం




సమావేశంలో చైర్‌పర్సన్ కత్తెర హెన్రీ క్రిస్టినా, సీఈవో జ్యోతి బసు

గుంటూరు సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): అధికారుల నిర్లక్ష్య వ్యవహార శైలిపై శనివారం జిల్లా పరిషత్‌లో జరిగిన స్థాయి సంఘాల సమావేశంలో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. అధికారులు రానప్పుడు ఈ సమావేశాలు ఏర్పాటు చేయటం ఎందుకు అన్న భావన చైర్‌పర్సన్‌తోపాటు, జడ్పీ టీసీలలో కలిగింది. చైర్‌పర్సన్ కత్తెర హెన్రీ క్రిస్టినా ఆదేశాలతో జడ్పీ సీఈవో వి.జ్యోతిబసు సమావేశానికి గైర్హాజరైన అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లా పరిషత్ మీటింగ్‌లను ఉద్దేశ పూర్వకంగా బహిష్కరిస్తున్న పంచాయతీరాజ్ ఎస్ఈలపై రాష్ట్ర ఈఎన్‌సీకి ఫిర్యాదు చేస్తామని సీఈవో వెల్లడించారు. చైర్‌పర్సన్ కత్తెర హెన్రీ క్రిస్టినా ఆధ్వర్యంలో జరిగిన మొదటి స్థాయి సంఘ సమావేశంలో ప్రణాళిక, ఆర్థిక అంశాలపై చర్చ జరిగింది. 2024-2025 సంవత్సరానికిగానూ సవరణ బడ్జెట్‌లో రాబడి రూ. 64,02,07,000 గా ఉండగా, ఖర్చు రూ. 62,21,77,000 గా ఉండగా, మిగులు బడ్జెట్ రూ. 1,80,30,000 చూపించారు. ఈ సమావేశంలో జడ్పీ భూముల లీజు వ్యవహారంపై కొద్దిసేపు చర్చ జరిగింది.

వేలం పాటకు మమ్మల్ని పిలవరా...

అచ్చంపేట మండలం కొత్తపల్లి, తాళ్లచెరువులో జిల్లా పరిషత్‌కు చెందిన 3.78 సెంట్ల వ్యవసాయ భూమి లీజు వ్యవహారంలో అక్కడి జడ్పీ టీసీ తుమ్మా విజయప్రతాప్ రెడ్డి సమావేశంలో మాట్లాడారు. వేలం వేసేటప్పుడు సమాచారం అందించకపోవడం దారుణమన్నారు. దానిపై జడ్పీచైర్ పర్సన్, సీఈఓ జోక్యం చేసుకుని ఇక మీదట జడ్పీటీసీని వేలం పాటకు ఆహ్వానించేలా అధికారులను ఆదేశిస్తామన్నారు. పిడుగురాళ్ల మండలం తుమ్మల చెరువు టోల్ ప్లాజా వద్ద నున్న జడ్పీ స్థలం విషయంలో అక్కడి జడ్పీ టీసీ జంగా కోటయ్య ప్రస్తావించారు. గుంటూరు డ్వామా పీడీ వి.శంకర్ మాట్లాడుతూ జిల్లాలో 15 గ్రామీణ మండలాల్లో 29 లక్షల పని దినాలు లక్ష్యం ఉన్నట్లు తెలిపారు. గ్రామాల్లోని ఇళ్ల పన్నుల వివరాలు తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ పంచాయతీ యాప్ అందుబాటులో కి తెచ్చిందని జిల్లా పంచాయతీ అధికారి సాయి తెలిపారు. జడ్పీటీసీలకు గౌరవ వేతనం పెంచే విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని సభ్యులు కోరారు. హెన్రీ క్రిస్టినా మాట్లాడుతూ ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెప్పారు. డిప్యూటీ సీఈవో చొప్పర కృష్ణ ఆధ్వర్యంలో వివిధ స్థాయి సంఘాల సమావేశాలు జరిగాయి.

నాదెండ్ల రామారావుకు సీనియర్ సైంటిస్ట్ అవార్డు



ఉత్తమ సైంటిస్ట్ ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న ఆంజనేయులు, సుజిత్‌కుమార్

తాడికొండ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): చలపతి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావుకు సీనియర్ సైంటిస్ట్ అవార్డు లభించిందని కళాశాల చైర్మన్ వై.వీ.ఆంజనేయులు పేర్కొన్నారు. శనివారం నాదెండ్ల రామారావుకు సీనియర్ సైంటిస్ట్ అవార్డుకు సంబంధించిన ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వైవీ ఆంజనేయులు మాట్లాడుతూ ఫార్మా విద్యారంగంలో, పరిశోధనా రంగంలో ఉత్తమ ప్రతిభ చాటినందుకు అసోసియేషన్ ఆఫ్ బయోటెక్నాలజీ, ఫార్మసీ(ఏబీఏపీ) వారు సీనియర్ సైంటిస్ట్ అవార్డును ప్రకటించిందని తెలిపారు. డిసెంబరు 19,20,21 తేదీల్లో ఉత్తరప్రదేశ్ మాంగల్యధాన్ యూనివర్సిటీలో నిర్వహించే 18వ వార్షిక వేడుకల్లో అవార్డును అందజేస్తారని తెలిపారు. రామారావు ఫార్మసీ విద్య, పరిశోధనా రంగంలో 200కు పైగా పరిశోధన పత్రాలను ప్రచురించి, 7 పుస్తకాలను రచించి, 3 పేటెంట్లను సొంత చేసుకున్నారని తెలిపారు. రామారావును కళాశాల సెక్రటరీ వై.సుజిత్‌కుమార్, అభినందించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.6.10 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	111.119.130
చికెన్ విత్ స్కిన్	210.00
చికెన్ స్కిన్ లెస్	220.00

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

కోర్టు ఆవరణలో వైద్యశిబిరం

పిడుగురాళ్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో శనివారం ఉచిత డయాబెటిస్, ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. స్థానిక కోర్టు న్యాయాధికారి మురళీగంగాధరరావు హాజరై ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కుమారస్వామి, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



వెండి హస్తాలను అందజేస్తున్న దాతలు

అమ్మవారి ఆలయానికి

వెండి హస్తాలు అందజేత

రెంటచింతల, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): కృష్ణానది ఒడ్డున గల సత్రశాలలోని శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి వార్ల ఆలయానికి 4 వెండి హస్తాలను దాతలు అందజేసినట్లు ఆలయ ఈవో గాదే రామిరెడ్డి, పూజారి శర్మలు తెలిపారు. కారంపూడిమండల మిర్యాల గ్రామానికి చెందిన అలవాల శ్రీనివాసరెడ్డి, అరుణ దంపతులు సుమారు రూ.72 వేలు విలువ చేసే 800 గ్రాముల వెండితో ఈ హస్తాలను తయారు చేయించారన్నారు.

నేత్ర వైద్యశిబిరం

రెంటచింతల,నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక శివాలయంలో అయప్ప అన్నదాన కమిటి ఆధ్వర్యంలో శనివారం ఉచిత నేత వైద్య శిబిరం నిర్వహించారు. రామలింగారెడ్డి మాక్స్ విజన్‌కు చెందిన డాక్టర్ కే.రాజు 116 మందికి పరీక్షలు నిర్వహించారు. సోమవారం ఉచితంగా కళ్ళద్దాలను అందచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ పల్లెర్ల లక్ష్మారెడ్డి,వెన్నా వెంకటేశ్వరరెడ్డి, కట్టెబోయిన సైదులు, గుండా రాము, కట్టమూరి శ్రీనివాసరావు, బచ్చు రాఘవేంద్ర, డాక్టర్ తేజ పాల్గొన్నారు.

వరికోతలో దళారుల దందా

రెంటచింతల,నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): తుఫాన్ ప్రభావం తీవ్రంగా వుంటుందని తెలియడంతో ఇదే అదనుగా వరికోతయంత్రాల నిర్వాహకులు రైతులను దోచుకుంటున్నారు. తమిళనాడు, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి యంత్రాల నిర్వాహకులు బ్రోకర్ల సాయంతో మొన్నటి దాకా ఎకరాకు రూ.2800 తీసుకునే వారు, ఇప్పుడు ఎకరాకు రూ.3500 వసూలు చేస్తున్నారు. ఎకరాకు రూ.100 కమిషన్ తీసుకునే బ్రోకర్లు ఇప్పుడు రూ.300 వసూలు చేస్తూన్నారు.

దాచేపల్లి సీఐగా భాస్కర్

దాచేపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): దాచేపల్లి సీఐగా పీ భాస్కర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు గురజాలలో సీఐగా పనిచేసిన భాస్కర్ బదిలీ పై దాచేపల్లి వచ్చారు. ఈ సందర్బంగా భాస్కర్ మాట్లాడుతూ ప్రజల సహకారంతో దాచేపల్లి మండలంలో నేరాల నియంత్రణకు, శాంతి భద్రతల పరిరక్షణకు కృషిచేస్తానని అన్నారు.

ఆదర్శ ఉద్యోగులకు అభినందన

సత్తెనపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : సత్తెనపల్లి ఆర్టీసీ డిపోలో అక్టోబరు మాసంలో అత్యధికంగా ఆయిల్ సేవ్ చేసిన డ్రైవర్లు సీహెచ్ సురేష్, ఎస్‌కే మీరావలిలను శనివారం డిపో మేనేజర్ విజయ కుమార్ పూలమాలలతో సత్కరించి నగదు పురస్కారాన్ని అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడూతూ మిగతా డ్రైవర్లు వీరిని ఆదర్శంగా తీసుకొని డిపో అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు

జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు

కారంపూడి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి అండర్ - 14 బాలబాలికల పోటీలకు స్థానిక బ్రహ్మానాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం అనంతశివ తెలిపారు. గత నెల 23 నుంచి 25వ తేదీ వరకు స్థానిక హైస్కూల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో హైస్కూల్‌కు చెందిన ఎం కేశవ, అఖిల్, వై హర్షిత ప్రతిభచూపి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. శనివారం హైస్కూల్లో విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి స్వర్ణరాజు, పీడీ శ్రీనివాసరావు, బాలునాయక్, మోదీన్‌సా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీరభద్ర స్వామికి విశేషాభిషేకాలు

నకరికల్లు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : కుంకలగుంటలో వేంచేసి ఉన్న భద్రకాళి సమేత ఉత్కంఠ వీరభద్ర స్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్కంఠ వీరభద్ర స్వామికి వివిధ ద్రవ్యాలతో అభిషేకాలు చేశారు. ఉత్కంఠ వీరభద్ర స్వామిని, కాశీ విశ్వేశ్వర స్వామిని విశేషంగా అలంకరించారు. భద్రకాళి అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. పూజా కార్యక్రమాలను ముప్పాళ్ళ విశ్వనాధ శాస్త్రి నిర్వహించారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

దాచేపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): దాచేపల్లి మండలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా ఆరోగ్యశాఖ, ఎయిడ్స్ నివారణ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ రోగులకు ప్రభుత్వం ఉచితంగా చికిత్స అందజేస్తుందని, హెచ్ఐవీ రోగులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో పట్వారి, హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మయ్య, నర్సయ్య, సుశీల పాల్గొన్నారు.

పేదల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

- కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల రాష్ట్ర కార్యదర్శి దేవానందరెడ్డి
- పట్టణంలోని పాఠశాలలో ఆకస్మిక తనిఖీ





భోజనానికి క్యూలో నిల్చొన్న దేవానందరెడ్డి, విద్యార్థినుల అభ్యసన ప్రమాణాలను పరిశీలిస్తూ..

సత్తెనపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల రాష్ట్ర కార్యదర్శి దేవానందరెడ్డి అన్నారు. పట్టణంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినుల ఫౌండేషన్, న్యూమరసీ, విద్యాభ్యాసన నైపుణ్యాలను పరీక్షించారు. 10వ తరగతి, ఇంటర్ విద్యార్థినులకు స్లిప్ టెస్ట్ నిర్వహించి ఉపాధ్యాయుల సమక్షంలో ఫలితాలను సమీక్షించారు. పాఠశాల ఆవరణ, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థినులకు అందించే ఆహార పదార్థాలను ప్రత్యేకంగా తనిఖీచేశారు. విద్యార్థినులతో కలసి క్యూలో నిల్చొని భోజనం తీసుకొని, వారితోనే కలసి నేలపై కూర్చొని భోజనం చేశారు. విద్యాలయంలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు, భోజన వసతుల గురించి విద్యార్థినులతో మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమై విద్యాభివృద్ధికి చేపట్టాల్సిన పలు అంశాల గురించి వివరించారు. సమస్యలేమైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ఉన్నతాధికారి ప్లేటు పట్టుకొని, క్యూలో నిల్చుని భోజనం పెట్టించుకొని, తమతో కలిసి నేలపై కూర్చొని తినడం తమెకెంతో సంతోషాన్ని, మధురానుభూతిని మిగిల్చిందని విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంఈవోలు శ్రీనివాసరావు, రాఘవేంద్రరావు, పాఠశాల ఎస్‌వో ప్రసన్న రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి..

కేజీబీవీ విద్యార్థిలు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కేజీబీవీ రాష్ట్ర కార్యదర్శి డీ. దేవాదనందరెడ్డి అన్నారు. పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థిని ఎం నందిని షూటింగ్ బాల్‌లో జాతీయ పోటీలకు ఎంపికై డిసెంబరు 24న కలకత్తాలో జరగనున్న జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొనుండటంతో దేవానందరెడ్డి ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ స్థాయిలోనూ మంచి ప్రతిభ చూపి కేజీబీవీకి మంచి పేరు తేవాలన్నారు. అలాగే యోగాలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభచూపిన 10వ తరగతి విద్యార్థిని సుచరితను, రాష్ట్రస్థాయి ఆటలపోటీల్లో ప్రతిభ చూపిన 10వ తరగతి విద్యార్థినిలు 24 మంది గురించి పాఠశాల ఎస్‌వో ప్రసన్నరాణి, పీఈటీ ప్రసన్నలు దేవానందరెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, ఆ విద్యార్థినులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.



క్రీడల్లో ప్రతిభచూపిన విద్యార్థినులను అభినందిస్తూ..

పింఛన్ లబ్ధిదారుల్లో ఆనందం

- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి
- మాజీ మంత్రి ఆలపాటితో కలసి పింఛన్ల పంపిణీ



పింఛన్లు పంపిణీ చేస్తున్న ఆలపాటి, బ్రహ్మనందరెడ్డి

కారంపూడి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఒకరోజు ముందుగానే ఇంటింటికి పింఛన్లు అందిస్తుండడంతో లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమవుతోందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డిలు అన్నారు. శనివారం కారంపూడిలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందన్నారు. ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే పింఛన్లను అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు రాష్ట్రాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డి, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ కసిన్యానాయక్, పంగులూరి అంజయ్య, లక్ష్మయ్య, బొల్నేడి శ్రీను, చప్పిడి రాము, ఉన్నం లక్ష్మీనారాయణ, గోరంట్ల నాగేశ్వరరావు, సర్పంచ్ సరస్వతిబాలునాయక్, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జాని తదితరులు పాల్గొన్నారు.

వీరుల దేవాలయంలో పూజలు..

వీరారాధన ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజైన శనివారం మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిలు వీరుల దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కూటమి నేతలు వారిని దుశ్శాలువలతో సన్మానించారు. వీరారాధన ఉత్సవాల విశిష్టతను తెలుసుకున్నారు.

కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య మండల అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, చప్పిడి రాము, కర్నా సైదారావు, లింగాల శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీలు కొంగర లక్ష్మీనారాయణ, జాస్తి గంగారావు, రామావత్ నాగుల్‌నాయక్, మాజీ సర్పంచ్ దోర్నాల నాగిరెడ్డి, బొల్నేడి శ్రీనివాసరావు, అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్, మాదల సత్యనారాయణ, మాజీ ఉప ఎంపీపీ పంగులూరి పుల్లయ్య, చావా వీరాంజనేయులు, బొల్నేడి హరికృష్ణ, బీసీ సెల్ నేత గోరంట్ల నాగేశ్వరరావు, తెలుగుయువత మండల అధ్యక్షుడు తుపాకుల చిన రత్తయ్య, జనసేన నియోజకవర్గ కన్వీనర్ బూసా రామాంజినేయులు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి హనుమంతురావు, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పువ్వాడ శ్రీనివాస్, తెలుగు యువత ఉపాధ్యక్షుడు బొల్నేడి కోటేశ్వరరావు, ఉన్నం శ్రీనివాసరావు, కిల్లి సాంబయ్య, తండా చిన సైదా, వల్లెపు బాబు, బాల వెంకటేశ్వర్లు, మహంకాళి శ్రీను పాల్గొన్నారు.



వీరుల దేవాలయంలో పూజల్లో పాల్గొన్న ఆలపాటి, జూలకంటి

వీరారాధన ఉత్సవాలకు

పటిష్ట బందోబస్తు ఏర్పాటు

- గురజాల డీఎస్పీ జగదీష్

కారంపూడి, నవంబరు30(ఆంధ్రజ్యోతి): కారంపూడి వీరారాదన ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు గురజాల డీఎస్పీ జగదీష్ అన్నారు. శనివారం వీరుల దేవాలయం వద్ద ఆయన కారంపూడి సీఐ శ్రీనివాసరావు, ఎస్‌ఐ వాసులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఒక అడిషనల్ ఎస్పీ, 9 మంది సీఐలు, 40 మంది ఎస్‌ఐల పర్యవేక్షణలో 250 మంది సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్నారన్నారు. నాలుగు డ్రోన్లతో పర్యవేక్షణ జరుగుతుందన్నారు. భారీ వాహనాలను ఒప్పిచర్ల జంక్షన్ నుంచి డైవర్షన్ చేస్తున్నామన్నారు. జంక్షన్ల వద్ద చెకోపోస్టులు ఏర్పాటు చేశామన్నారు. ఆలయాల వద్ద మహిళలకు ఇబ్బంది కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టామన్నారు.

సారా విక్రయిస్తున్న మహిళ అరెస్టు

క్రోసూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : క్రోసూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అచ్చంపేట మండలం తాడువాయి గ్రామంలో నాటు సారా విక్రయిస్తున్న భూక్యా ఆదిలక్ష్మి అనే మహిళను శనివారం అరెస్టు చేసినట్టు ఎక్సైజ్ సీఐ టీ.తులసీ తెలిపారు. ఆమె వద్ద నుంచి 2 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితురాలిని సత్తెనపల్లి మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు తెలిపారు. నాటుసారా తయారీ చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఆమెతో పాటు ఎక్సైజ్ ఎస్‌ఐ శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది ఉన్నారు.

విజిలెన్స్ అధికారుల దాడులు

- ఏడు సిలీండర్లు స్వాధీనం

సత్తెనపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో విజిలెన్స్ అధికారులు శనివారం రాత్రి రెండు హోటళ్లపై దాడులు చేసి గృహావసరాలకు వాడాల్సిన గ్యాస్ సిలీండర్లను వ్యాపారానికి వాడుతున్నట్టు గుర్తించారు. బస్టాండ్ వద్ద ఉన్న ఒక టీస్టాల్‌లో నాలుగు సిలీండర్లు, మరో పాస్టు ఫుడ్ సెంటర్‌లో మూడు సిలీండర్లను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రెస్టారెంట్లు, హోటళ్ళు, టీ స్టాల్ నిర్వాహకులు తమ వ్యాపారాలకు కమర్షియల్ సిలీండర్లు మాత్రమే వాడాలని, గృహావసరాల సిలీండర్లు వాడటం చట్టరీత్యా నేరమని విజిలెన్స్ సీఐ శివాజీ తెలిపారు. ప్రభుత్వం గృహావసరాల సిలీండర్లకు సబ్సిడీ ఇస్తుందన్నారు. దాడుల్లో మరో సీఐ చంద్రశేఖర్, విజిలెన్స్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నగర పంచాయతీ సమావేశం

దాచేపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): దాచేపల్లి నగర పంచాయతీ సాధారణ సమావేశం శనివారం దాచేపల్లిలోని బొడ్రాయిసెంటర్ వద్దగల సచివాలయం-1లో జరిగింది. ఈ సమావేశానికి చైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మ అధ్యక్షత వహించారు. సమావేశంలో కౌన్సిలర్లు పలుసమస్యలపై మాట్లాడారు. కమిషనర్ అప్పారావు మాట్లాడుతూ సభ్యులు తెచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని, పోస్టాఫీసు భవనానికి సంబంధించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామన్నారు. సమావేశంలో కమిషనర్ అప్పారావుతోపాటు ఆర్‌ఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు

బెల్లంకొండ, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని మాచాయపాలెం గ్రామంలో శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినట్టు టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎంపీటీసీ గుడిసె కొండయ్య తెలిపారు. పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశాల మేరకు గ్రామంలో సభ్యత్వ నమోదు ముమ్మరంగా చేస్తున్నామని తెలిపారు. బెల్లంకొండ మండలంలో మాచా యపాలెం గ్రామం సభ్యత్వ నమోదు ముందంజలో నిలిపేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు బంగారయ్య, చెన్నయ్య, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

దుర్గి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇందిరమ్మ కాలనీలో శనివారం సీసీ రోడ్డు నిర్మాణ పనులు కూటమి నేతలు ప్రారంభించారు. 19 ఏళ్లగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోని ఇందిరమ్మ కాలనీలో సీసీరోడ్డు నిర్మాణం చేపట్టడడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో జనసేన నేతలు పులి హరి, రుద్రాల రవి, ఏఈ హనుమంతురావు, పంచాయతీ కార్యదర్శి కృష్ణ తదతరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నియంత్రణకు కృషి

- ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణరావు

సత్తెనపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ఎయిడ్స్ నియంత్రణకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణరావు అన్నారు. డిసెంబరు 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఏరియా వైద్యశాల డాక్టర్లు, ఐసీటీసీ సెంటర్ సిబ్బంది పట్టణంలో ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఎయిడ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరు సురక్షితమైన పద్ధతులు అవలంబించాలన్నారు. ఎయిడ్స్ నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. ఎయిడ్స్ రోగులకు ప్రభుత్వం ఉచితంగా మందులు అందిస్తుందన్నారు. అవసరమైన వారికి ఉచితంగా పరీక్షలు చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండ్ రాధా, ఐసీటీసీ సెంటర్ కౌన్సిలర్ జీ రఘునాథ్, ల్యాబ్ టెక్నీషియన్ మాబూ సుభానీ, హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ సభ్యులు, ల్యాబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నోటిఫికేషన్ రద్దు

దాచేపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): దాచేపల్లి మండలంలో ఇటీవల కొన్ని గ్రామాల్లో రేషన్ డీలర్ల నియామకం కోసం ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేస్తున్నట్లు గురజాల ఆర్డీవో మురళీకృష్ణ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రేషన్ డీలర్ల నియామకంలో రోస్టర్ పాయింట్ వ్యత్యాసం వల్ల ఈ నెల 23వ తేదీన ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేస్తున్నట్లు వివరించారు.

అసమానతలు తొలగాలి

పిడుగురాళ్ల, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): సమాజంలోని అసమానతలు తొలగిపోవాలని తహసీల్దార్ జే. మధుబాబు అన్నారు. పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక గాంధీనగర్ సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు పొందడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఎవరైనా ఎస్సీ ఎస్టీలను దూషించినా, దాడిచేసినా తగిన శిక్షకు గురవుతారన్నారు. కమిషనర్ శ్రీధర్, ఎంపీడీవో సీహెచ్ రామచంద్రరావులు మాట్లాడుతూ చట్టం దృష్టిలో అందరూ సమానమేనన్నారు.కార్యక్రమంలో ఈవోపీఆర్డీ దయాకర్, నేతలు పిల్లి చెన్నారావు, పణితి కాంతారావు, మాణిక్యరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.



అంబేద్కర్ చిత్రపటానికి జడ్జి ఎం.మురళీగంగాధరరావు

బాల్య వివాహాల కట్టడి అందరి బాధ్యత

- సివిల్ జడ్జి మురళీగంగాధరరావు (జూనియర్ డివిజన్)

పిడుగురాళ్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలను అరికట్టే బాధ్యత అందరిదని పిడుగురాళ్ల సివిల్ జడ్జి ఎం.మురళీగంగాధరరావు (జూనియర్ డివిజన్) అన్నారు. శనివారం స్థానిక లెనిన్‌నగర్‌లోని కార్డ్స్ స్కూల్లో 'బాల్య వివాహ మాతృభారత్' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జడ్జి మాట్లాడుతూ బాల్య వివాహాల అనర్థాలపై ప్రతి ఒక్కరిలో చైతన్యం కలిగేలా అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ అమర్‌నాథ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.కుమారస్వామి, మాజీ ఏజీపీ ఏ.రూత్‌బనియన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రసన్నకుమారి, జడ్పీహైస్కూల్ హెచ్‌ఎం నాగేశ్వరరావు, ఆర్‌ఐ శ్రీనుబాబు, ఎన్‌హెచ్‌ఆర్సీ కమిటీ అధ్యక్షుడు శౌరిబాబు, డాక్టర్ సుభాని, డేగల అబ్రహం, చిలకా చిన్న, ఏఎస్‌ఐ హనుమంతరావు, హెచ్‌ఎం పీ.లత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

హామీల్లో భాగంగా పథకాలన్నీ అమలు

- పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభు త్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా అన్ని పథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని 31వ వార్డులో శని వారం పింఛన్‌లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆదివారం సెలవు కావడంతో ఒక్క రోజు ముందుగానే డిసెంబరు నెల పింఛన్‌ను కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. 2 నెలలపాటు పింఛన్ తీసుకోక పోయినా మూడవ నెలలో మొత్తాన్ని ఒకేసారి తీసుకొనేలా ప్రభుత్వం వెసులు బాటు కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షమ్మి, కౌన్సిలర్ తురగ మేరీ గ్రేస్, నేతలు ఎలినేడి రామస్వామి, నూర్‌బాషా జానీబాబు, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, ఆశీర్వాదం, మునినిబాబు, హనుమంతరావు పాల్గొన్నారు.

వివిధ ప్రాంతాల్లో పింఛన్ల పంపిణీ..

అమరావతి, (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు అమరావతి మండలంలో 9,931 మందికి పంపిణీ చేయాల్సి ఉండగా శనివారం సాయంత్రం 5 గంటలకు 92 శాతం పూర్తయిందని ఎంపీడీవో పార్వతీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

దుర్గి, (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలో శనివారం పింఛన్ల పంపిణీ జరిపారు. ఎంపీపీ సునీతాశంకర్ మండలంలోని ముటుకూరులో పింఛన్ పంపిణీ చేశారు. మండల పరిధిలో 93 శాతం పింఛన్లను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో శివప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, కూటమి నేతలు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల, (ఆంధ్రజ్యోతి): మున్సిపల్, రూరల్ పరిధిలో శనివారం తెల్లవారు జాము నుండే ఆయా వార్డుల్లో, గ్రామాలలో పింఛన్ల పంపిణీ చేశారు. కమిషనర్ పీ.శ్రీధర్, ఎంపీడీవో సీహెచ్ రామచంద్రరావులు పర్యవేక్షించారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక నేతలు, అధికారులు పాల్గొన్నారు.

రెంటచింతల, (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం సాయంత్రానికి పింఛన్లను 95 శాతం పూర్తి చేసినట్లు ఎంపీడీవో కె.సరోజని తెలిపారు. మొత్తం 6801కు గాను 6,500 మందికి పింఛన్ అందచేశామన్నారు.

టీడీపీ సభ్యత్వంతో కుటుంబాలకు భరోసా

నకరికల్లు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ సభ్యత్వం తీసుకోవటం ద్వారా కుటుంబాలకు భరోసా ఉంటుందని టీడీపీ యువనేత డాక్టర్ సింగరాజు సాయికృష్ణ అన్నారు. శనివారం మండలంలోని కుంకలగుంటలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. సభ్యత్వం పొందిన వారికి ఆయన కార్డులను అందచేశారు. టీడీపీ సభ్యత్వం ద్వారా రూ.5 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందని డాక్టర్ సాయి కృష్ణ తెలిపారు. ప్రతి ఒక్కరు విధిగా టీడీపీ సభ్యత్వం తీసుకొని పార్టీని బలపరచాలని కోరారు. రాష్ట్రంలో చంద్రబాబు, సత్తెనపల్లి నియోజకవర్గంలో కన్నా లక్ష్మీనారాయణ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించటానికి టీడీపీని బలపరచాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు ఆవుల సుబ్బయ్య, రుసుం కోటయ్య, గోళ్ళమూడి మాణిక్యారావు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి రూ1.2 కోట్లు మంజూరు

- పెదకూరపాడు శాసనసభ్యుడు భాష్యం ప్రవీణ్



అమరావతి,నవంబరు 30(ఆంధ్రజ్యోతి) పెదకూరపాడు నియోజకవర్గంలోని గిరిజన తండాల్లో రోడ్ల అభివృద్ధికి మొదటి విడతగా ప్రభుత్వం రూ1.2 కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అచ్చంపేట మండలంలోని శ్రీనివాసరావు తండా, తాడువాయి తండా, నీలేశ్వరపాలెం తండాలకు రూ.20లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయన్నారు. క్రోసూరు మండలంలోని పెరికపాడు తండా, పెదకూరపాడు మండలంలోని 75 త్యాళ్లూరు తండాతో పాటు అమరావతిలో గిరిజన ప్రాంతాలకు రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. తన విన్నపం మేరకు గిరిజన తండాల్లో రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యార్థి అదృశ్యం పై కేసు



శివన్నారాయణరెడ్డి (ఫైల్ ఫోటో)

క్రోసూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దొడ్లేరు గ్రామానికి చెందిన బైరెడ్డి శివన్నారాయణరెడ్డి అనే విద్యార్థి ఈనెల 25 నుంచి కన్పించకుండా పోయాడని క్రోసూరు ఎస్‌ఐ నాగేంద్రబాబు తెలిపారు. శివన్నారాయణరెడ్డి నరసరావుపేటలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. తాతయ్య కర్మకాండల కార్యక్రమానికి దొడ్లేరు వచ్చి తిరిగి ఈనెల 25న మధ్యాహ్నం 3గంటలకు ఆర్టీసీ బస్సు ఎక్కి కళాశాలకు అని వెళ్ళాడని, ఆ తర్వాత ఆచూకీ తెలియలేదని తల్లిదండ్రులు ఫిర్యాదుచేశారని ఎస్‌ఐ తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. విద్యార్థి ఆచూకీ తెలిసినవారు క్రోసూరు ఎస్‌ఐ, సెల్: 9440796235, క్రోసూరు పోలీసు స్టేషన్ 08640 227133కు ఫోన్‌చేసి తెలియజేయాలని ఎస్‌ఐ కోరారు.

మున్సిపల్ ఆస్తుల పరిరక్షణ అందరి బాధ్యత

- పన్నుల వసూళ్లకు కౌన్సిలర్లు సహకరించాలి
- చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు
- విద్యుత్ మోటార్లు, సామగ్రి చోరీపై చర్చ
- వాకింగ్ ట్రాక్ బ్యూటిఫికేషన్ నిధుల వినియోగంపై లెక్కచెప్పాలని కోరిన కౌన్సిలర్లు



మున్సిపల్ సమావేశం నిర్వహిస్తున్న చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, మాట్లాడుతున్న కౌన్సిలర్

పిడుగురాళ్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీకి చెందిన ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ విద్యుత్ వైర్లు, బోర్లు చోరీకి గురవుతున్నాయని, వాటి రక్షణకు ఏంచర్యలు తీసుకుంటున్నారని అధికారులను ప్రశ్నించారు. తాగునీటి విడుదలలో సమయపాలన పాటించాలని, పట్టణంలో వీధిలైట్లు వెలిగేలా చూడాలని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. వీటిపై కమిషనర్ పీ. శ్రీధర్ మాట్లాడుతూ పట్టణంలో పనిచేయని వీధి లైట్లకు మరమ్మతు చేస్తున్నామని, మరికొన్ని కొత్తవి తెప్పిస్తున్నామని కొన్నిరోజుల్లో సమస్య పరిష్కారమవుతుందని కమిషనర్ తెలిపారు. అదేవిధంగా వాకింగ్ ట్రాక్ బ్యూటిఫికేషన్ నిధులకు లెక్కచెప్పాలని కౌన్సిలర్లు అధికారులను కోరారు. పనులు చేయకుండానే ఆనిధులు పక్కదారి పట్టాయని, వివరాలు తెలియాల్సి వుందని కమిషనర్ తెలిపారు. సమావేశంలో కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

మంచి నీటి క్యాను

ధరలను పెంచొద్దు

- మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్ సుభాని
- పట్టణ కూడళ్లలో విగ్రహాల ఏర్పాటుపై చర్చ



కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్న చైర్మన్ నరసింహారావు

మాచర్లటౌన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ తరుపున అనేక ఖర్చులు చేస్తున్నాం.. పేదలకు అందించే వాటర్ క్యాను ధర రూ. 2 కన్నా పెంచడం బావ్యం కాదని కౌన్సిలర్ సుభాని కోరారు. శనివారం పురపాలక సంఘ కౌన్సిల్ హాలులో చైర్మన్ పోలూరి నరసింహారావు అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సుభాని మాట్లాడుతూ తాగునీటి క్యాను ధరను రూ. 5 లకు పెంచడాన్ని వ్యతిరేకించారు. కౌన్సిలర్ గట్ల అరుణకుమారి మాట్లాడుతూ కేసీపీ వారు పట్టణానికి చేసిన మేలు ఏమీ లేదని, అటువంటి వారి విగ్రహాలను పట్టణం లో ఎందుకు అనుమతి ఇవ్వాలని నిలదీశారు. కౌన్సిల్ అజెండాలో రింగు రోడ్డు కూడలిలో కేసీపీ సంస్థల వ్యవస్థాపకుడు వెలగపూడి రామకృష్ణ విగ్రహం ఏర్పాటుపై చర్చ జరిగింది. చర్చలో పాల్గొన్న సుభాని మాట్లాడుతూ రామకృష్ణ విగ్రహం బదులుగా నందమూరి తారక రామారావు విగ్రహం, మాజీ ఎమ్మెల్యే జూలకంటి నాగిరెడ్డి విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. 2003 నుంచి ఇప్పటి వరకు కూరగాయల మార్కెట్ షాపుల అద్దె మొత్తం కేవలం రూ. 800 ఉందని, దీనిని రూ. 4 వేల పెంచడం సరికాదని కౌన్సిలర్ శ్రీనివాసరావు అభ్యంతరం తెలిపారు. ఇందుకు స్పందించిన కౌన్సిలర్ సుభాని మాట్లాడుతూ మార్కెట్ సెంటర్ అత్యంత విలువైన ప్రాంతమని, అక్కడ నిర్ణయించిన రూ. 4 వేలు అద్దె సరిగానే ఉందని వివరించారు.

పలు పనులకు ఆమోదం ..

మున్సిపాలిటి సరఫరా చేసే మంచినీటిని పరీక్షిచేందుకు రూ. 3.30 లక్షల వ్యయంతో ల్యాబ్ ఏర్పాటుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. కేసీపీ వెనుక వైపు నుంచి రైల్వే స్టేషన్ రహదారి గుండా ఇందిరాగాంధీ బొమ్మ వరకు కాలువల్లో పూడిక తొలగింపునకు రూ. 5 లక్షలు, పట్టణంలోని ఇతర మేజరు కాలువల్లో పూడిక తొలగింపునకు రూ. 2.77 లక్షలు కేటాయింపు, నూతన వీధిదీపాలు, వాటి పనిముట్లకు రూ. 2.50 లక్షల వ్యయం చేసేందుకు ఆమోదం తెలిపారు.రూ.2.50 లక్షల వ్యయంతో ట్రాక్టర్ల మరమ్మతులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. డంపింగ్‌యార్డులో చెత్తను లెవల్ చేసేందుకు, సదరు డంపింగ్‌యార్డుకు రాకపోకలు సాగించే రహదారి మరమ్మతులకు రూ. 50 లక్షల వ్యయం చేసేందుకు కౌన్సిల్ ఆమోదించింది. సున్నం బ్లీచింగ్ కొనుగోలుకు రూ. 2 లక్షల కేటాయింపునకు ఆమోదం తెలిపింది. సమావేశంలో కమిషనర్ వేణుబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

డేంజర్ మొబైల్స్

● కాలక్షేపంతో కాలహరణ



● షార్ట్స్, రీల్స్‌కు బానిసలు అవుతున్న యువత ● మెదడుపై తీవ్ర ప్రభావం తప్పదంటున్న నిపుణులు ● పిల్లల్లో పెరుగుతున్న మానసిక, శారీరక వ్యాధులు ● అప్రమత్తంగా ఉండాలని వైద్యుల సూచన



గుంటూరు (తూర్పు), నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): తక్కువ సమయంలో అందించే వినోదం పట్ల ఎక్కువ మంది ఆకర్షితులవుతున్నారు. ఇదేమి కొత్త విషయం కాదు. రోజుల పాటు జరిగే నాటకాల నుంచి, మూడు గంటలపాటు ఉండే సినిమా పట్ల ఆసక్తిని చూపడం వంటివి పూర్వకాలం నుంచే ఉన్నాయి. స్మార్ట్‌ఫోన్ వచ్చిన తరువాత పరిస్థితులు మారిపోయాయి. తొలిరోజుల్లో యూట్యూబ్‌లో వచ్చే 10 నిమిషాలలోపు నిడివి వీడియోలు ఎక్కువ మంది చూసేవారు. వినోదాల నిడివి గంటల నుంచి నిమిషాలకు కుదించారు. ఈ మధ్యకాలంలో ఈ నిడివి సెకన్లకు తగ్గి షార్ట్స్, రీల్స్ రూపంలో వినోదాన్ని అందిస్తున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో వీటి హవా నడుస్తుంది. సినిమాల ప్రచారం, ముఖ్యమైన వార్తలు సైతం 60 సెకన్లకు కుదించి షార్ట్స్ రూపంలో తీసుకువస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్‌బుక్, కొన్ని రకాల యాప్‌లు షార్ట్ వీడియోలను ప్రోత్సహిస్తున్నాయి.

వస్తువులకు బందీలు అయ్యేవారు కూడా బానిసలే అని గ్రీకు తత్త్వవేత్త డయాజినస్ అన్న మాటలు స్మార్ట్‌ఫోన్‌ను అతిగా వినియోగించేవారికి సరిగ్గా సరిపోతాయి. చేతిలోకి వచ్చిన అద్భుతాన్ని సద్వినియోగం చేసుకోకుండా అనవసర విషయాలపై ఆసక్తిని చూపుతూ విలువైన కాలాన్ని వృథా చేయడంతోపాటు మానసిక వ్యాధుల బారిన పడుతున్నారు. కొంతమంది వీడియోలు చూస్తూ రోజువారి పనులు కూడా మర్చిపోతున్నారు. ప్రయాణాల సమయంలో, పనివేళల్లో, చివరికి తినే సమయంలో, బాత్‌రూంకి వెళ్లేటప్పుడు కూడా ఫోను ఉండాల్సిందే. ఇలా రోజులో మూడొంతులు స్మార్ట్ ఫోన్‌తోనే గడుపుతున్నారు. కొంతమంది ఇంకాస్త ముందుకెళ్లి స్వయంగా వీడియోలు తీసి అప్‌లోడ్ చేస్తుంటారు. ఏదో పని చేశామనే భావనతో, ఎలాంటి పని చేయకుండా చిన్నపాటి శ్రమతో నిద్రకు ఉపక్రమించే పరిస్థితులు స్మార్ట్‌ఫోన్ వచ్చాక ఎక్కువుగా కనిపిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు.

30 రకాల వీడియోలు

షార్ట్స్, రీల్సులో వచ్చే వీడియోలు దాదాపుగా 30 రకాలుగా ఉంటున్నాయని యూట్యూబ్ గుర్తించింది. ముఖ్యంగా డబ్‌స్మాష్, పాటలకు నృత్యాలు చేయడం, చిన్నపాటి జోక్‌లు, పెద్ద వీడియోలకు ప్రోమో చిత్రాలు, ఇతరులు చేసే వీడియోలకు గొంతును అందించడం, ఒకేవిధంగా భిన్నమైన చోట్ల జరిగే సంఘటనలను ఒక చోటకు చేర్చడం, చారిత్రక విషయాలను వివరించడం ఎక్కువుగా ఉంటున్నాయి. షార్ట్స్, రీల్సు చేసే వారిలో ఎక్కువ శాతం కుటుంబ సభ్యులే ఉంటున్నారు. వీడియోలు చేసే వారి కంటే షార్ట్స్ చేసే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. భారతదేశంలో స్మార్ట్‌ఫోను ఉన్న ప్రతి 10 కుటుంబాల్లో నలుగురు షార్ట్స్ చేస్తున్నారని నిపుణులు చెబుతున్నారు.

దృష్టి మళ్లించాలి..



స్మార్ట్‌ఫోన్ బారినపడి యువత సమన్వయం కోల్పోతున్నారు. ఫోన్‌ను ఎక్కువ సమయం చూడటం వలన చిరాకు, అసహనం ఏర్పడుతుంది. 15 ఏళ్ల వయసు కలిగిన వారు పోర్న్ వీడియోలు చూడటానికి ఆసక్తి చూపుతున్నారు. కొంతమంది దీనికి బానిసలు అవుతున్నారు. కౌన్సెలింగ్ కోసం టీనేజర్లు జీజీహెచ్‌కి తరచూ వస్తున్నారు. పిల్లలు, టీనేజర్ల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. ఖాళీ సమయంలో పిల్లలను బయటకు తీసుకెళ్లాలి. స్మార్ట్‌ఫోన్ నుంచి దృష్టి మళ్లించాలి.

- ఎస్.ఉమాజ్యోతి,ప్రొఫెసర్, మానసిక వ్యాధుల నిపుణులు, జీజీహెచ్







రీల్స్‌కు బానిసలు అవుతున్న యువత

యూట్యూబ్‌లో వచ్చే సాధారణ వీడియోలకంటే రీల్సు, షార్ట్స్‌ను ఎక్కువ మంది చూస్తున్నారు. తక్కువ నిడివి, ఒకదానితో ఒకటి సంబంధం లేకుండా వీడియోలు ఉండటం, మధ్యలో ఎటువంటి వాణిజ్య ప్రకటనలు లేకపోవడం వంటి కారణాలతో వీటిపై ఆసక్తి పెరిగింది. సగటున ప్రపంచంలో ప్రతి వ్యక్తి రోజుకు 400 నిమిషాల పాటు షార్ట్స్ చూస్తే ఇన్ని వీక్షణలు సాధ్యమవుతాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, యువత వీటికి బానిసలు అవుతున్నారు. టాయిలెట్‌కు వెళ్లినా, భోజనం చేసే సమయంలోనూ, మంచంమీద పడుకున్నా ఫోన్ చూస్తూనే ఉంటున్నారు. దీనినే 'నోమోఫోబియా' అంటారు. అతిగా మొబైల్ వాడకంతో పరధ్యానం వస్తుంది. చేస్తున్న పనిపై ఏకాగ్రత ఉండదు. రీల్స్‌లో పడి మానవుల సగటు ఏకాగ్రత 2.5 నిమిషాల నుంచి 47 సెకన్లకు తగ్గిందని నిపుణులు చెబుతున్నారు.

భ్రమల్లో గడిపేస్తున్నారు



అత్యాధునిక సాంకేతికత కలిగిన ఫోన్లు అందుబాటు లోకి రావడంతో వీటితో గడిపే సమయం కూడా పెరిగింది. అదే పనిగా ఫోన్ చూడటం వలన అద్భుతాలు సృష్టించడం తేలికనే భ్రమల్లో ఉంటున్నారు. తక్కువ నిడివి ఉన్న వీడియోలు మనిషిని ప్రభావితం చేస్తాయి. ఈ వీడియోలు పూర్తిగా గుర్తుంటాయి. దీంతో ఇవి మెదడుపై ప్రభావం చూపుతాయి. వీడియోలు చేసేవారు కూడా సమాజంలో తాము ప్రత్యేకమైన వ్యక్తులుగా భావిస్తుంటారు. దీనివల్ల ఇతరులతో ఉండే సంబంధ బాంధవ్యాలకు దూరమవుతారు. ప్రత్యేకమైన వ్యక్తులుగా గుర్తింపు పొందటం అంత తేలిక కాదు.

-ఐవీఎల్ నరసింహారావు, సైక్రియాటిస్ట్, గుంటూరు

ఎన్నో ప్రభావాలు

- స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో అదేస్థాయిలో మోసాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలను లక్ష్యంగా చేసుకుని సైబర్ మోసాలు జరుగుతున్నాయి. పిల్లలు తెలియక చేసిన తప్పుకి ఖాతాలో రూ.7 లక్షలు మోసపోయామని నగరానికి చెందిన క్యాటరింగ్ నిర్వాహకుడు ఈ మధ్యనే పోలీసులను ఆశ్రయించాడు.
- ఫోన్‌ను ఆదేపనిగా చూస్తూ ఉండటం వల్లన చూపు తగ్గే ప్రమాదం ఉంది. అర్ధరాత్రి మొబైల్ నుంచి వెలువడే కాంతి కారణంగా శరీరానికి నిద్రకు అవసరమయ్యే హార్మోన్లు విడుదల కావు. దీంతో నిద్ర పట్టక పనితీరు మందగిస్తుంది. రోగ నిరోధకశక్తి తగ్గి, గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది.
- పిల్లలు ఫోన్ చూడటానికి స్కూల్, ఇతర కార్యక్రమాలను పక్కన బెడుతున్నారని వైద్యులు చెబుతున్నారు. మెదడును ఉపయోగించుకుండా ఫోన్‌లపై ఆధారపడినట్లయితే మెదడు బలహీనంగా మారి పరిమాణంలో కూడా చిన్నదైపోతుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

మంచి ఆహారపు అలవాట్లతో
అలర్జీలు దూరం

మంగళగిరి సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ జీవనశైలిలో మార్పులు చేసుకుంటూ మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకుంటే అలర్జీలకు అడ్డుకట్ట వేయవచ్చని వైద్య నిపుణులు



జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభిస్తున్న వైద్యులు

తెలిపారు. చినకాకాని ఎన్నారై వైద్య కళాశాలలో శనివారం ప్రారంభమైన జాతీయ సదస్సులో వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన పిల్లల వైద్యులు అలర్జీలపై ప్రసంగించారు. ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పుల కారణంగా అనేక రుగ్మతలు పెరుగుతున్నాయని, వాటిలో అలర్జీల సంఖ్య అధికంగా ఉందని చెప్పారు. చిన్నపిల్లల్లో అలర్జీల సమస్య తీవ్రంగా ఉందన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, రకరకాల కాలుష్యాలు మనిషి శరీర, ఆరోగ్య పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై డీన్ డాక్టర్ లక్ష్మీ, సదస్సు ఆర్గనైజింగ్ సెక్రెటరి డాక్టర్ సుబ్రహ్మణ్య శాస్త్రి, డాక్టర్ శనక్కాయల రాధామాధవి, సదస్సు కన్వీనర్ డాక్టర్ కేవీఎస్ సాయిప్రసాద్, పిల్లల అలర్జీ జాతీయ చాప్టర్ అధ్యక్షుడు డాక్టర్ కృష్ణమోహన్, కార్యదర్శి డాక్టర్ నారాయణరెడ్డి, కోశాధికారి ధనేష్ వాల్వేకర్, డాక్టర్ కే.మురళీధర్‌రెడ్డి, డాక్టర్ పి.అనిల్‌కుమార్, డాక్టర్ వి.రఘురామరెడ్డి, డాక్టర్ వై.సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ స్థాయిలో ముగ్గుల పోటీలు

ఏపీఅమెరికన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

ప్రథమ బహుమతి రూ.25 లక్షలుగా ప్రకటన

వినుకొండ, నవంబర్ 30 (ఆంధ్రజ్యోతి): రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ స్థాయి సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ నిర్వహకులు శనివారం తెలిపారు. ముగ్గుల పో



ముగ్గుల పోటీల గోడప్రతులను ఆవిష్కరిస్తున్న చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

టీ గోడ్‌ప్రతులను ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు వినుకొండలో శనివారం ఆవిష్కరించారు. ఫొటో, వీడియో రూపంలో ముగ్గులు పంపించి పోటీల్లో పాల్గొనే సౌకర్యం కూడా ఉందన్నారు. ఆసక్తి ఉన్న మహిళలు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. డిసెంబరు 1 నుంచి జనవరి 15 వరకు ఎంట్రీలు పంపవచ్చన్నారు. విజేతలకు మొదటి బహుమతి రూ.25 లక్షలు, రెండో బహుమతి రూ.15 లక్షలు, మూడో బహుమతి రూ.10 లక్షలు, నాల్గో బహుమతి రూ.5లక్షలు, ఐదో బహుమతి 2 లక్షల రూపాయలు అందిస్తామన్నారు. 100 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ప్రోత్సాహక బహుమతులు ఉంటాయన్నారు. వివరాలకు ఏపీఏముగ్గులు(ఎట్‌దిరేట్ ఆఫ్)టిహెచ్‌ఈఏఏఏ.నెట్ కు ఈమెయిల్‌ను సందర్శించాలన్నారు.

రక్తికట్టిన రాచగావు

◆ ప్రారంభమైన వీరారాధన ఉత్సవాలు ◆ వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన వీరాచారవంతులు

కారంపూడి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): పల్నాటి వీరారాధన ఉత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. పీఠాధిపతి తరుణ్‌చెన్నకేశవఅయ్యవారును ఇంటి నుంచి వీరాచారవంతులు ఊరేగింపుగా వీర్ల దేవాలయానికి తీసుకొచ్చారు. పలు జిల్లాల నుంచి వీరాచారవంతులు తరలివచ్చారు. వారు తొలుత తమ ఆయుధాలను నాగులేటిలోని గంగధార మడుగులో స్నానమాచరింపజేసి నూతన వస్త్రాలను అలంకరింపజేసి వీరుల ఆలయంలో ఉంచారు. పూజల అనంతరం పీఠాధిపతి కోటగోడ ముఖద్వారంపై ఎర్రజెండా



గంగధార మడుగులో ఆయుధాలకు స్నానమాచరింపజేస్తున్న వీరాచారవంతులు

ఎగురవేసి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఆనాడు మాచర్ల, గురజాల రాజులు యుద్ధానికి సిద్ధం కమ్మని యుద్ధభూమిలో ఎర్రజెండా ఎగురవేసిన సూచికంగా పీఠాధిపతి ఎర్రజెండా ఎగురవేశారు. అనంతరం రాచగావు మంటపంలో పీఠాధిపతిని కంకణదారిని చేశారు. మేకపోతును గావు పట్టినట్టు నాటకీయంగా నిర్వహించారు. వీరవిద్యావంతులు మంటపంలో రాచగావు కథను గానం చేశారు. ఈ కార్యక్రమంలో పీఠం నిర్వాహకుడు బొగ్గరం విజయ్‌కుమార్ అయ్యవారు, గ్రామ పెద్దలు, వీరాచారవంతులు పాల్గొన్నారు.

ఎడ్ల పోటీలతో రైతుల్లో ఉత్సాహం

ఎడ్ల పోటీలతో రైతుల్లో ఉత్సాహం నెలకొంటుందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలిపారు. వీరుల ఉత్సవాలను పురస్కరించుకుని స్థానిక కొత్త బస్టాండ్ వద్ద తెలుగు రాష్ట్రాలస్థాయిలో ఎడ్ల బండలాగుడు పోటీలను ఏర్పాటు చేశారు. మొదటి రోజైన శనివారం ఆరుపళ్ల విభాగపు పోటీలను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎడ్ల పోటీలు మన సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనమన్నారు. ఆరుపళ్ల విభాగంలో ఏడు జతలు పాల్గొనగా తుళ్లూరు మండలం పెదపరిమికి చెందిన మోదుగుల రామిరెడ్డి, కొల్లిపర గ్రామానికి చెందిన గుదిబండ కృష్ణకిషోర్‌రెడ్డి ఎడ్లజత ప్రథమస్థానంలో నిలిచింది. ప్రత్తిపాడు మండలం పెదగొట్టిపాడుకు చెందిన గరికపాటి లక్ష్మయ్య చౌదరి ఎడ్లజత రెండోస్థానం, పెదకూరపాడుకు చెందిన ఏటుకూరి శ్రీనివాసరావు ఎడ్లజత మూడోస్థానం, గురజాలకు చెందిన లింగా అంజయ్య చౌదరి, ధరణి ఎడ్లజత నాలుగోస్థానం, నకరికల్లు మండలం చల్లగుండ్లకు చెందిన మేకా అంజిరెడ్డి ఎడ్లజత ఐదోస్థానం, గుంటూరుకు చెందిన పిడపర్తి శ్రీనివాసరెడ్డి, నూజెండ్ల మండలం రెడ్డిపాలేనికి చెందిన జక్కిరెడ్డి సుబ్బారెడ్డి ఎడ్లజత ఆరోస్థానంలో నిలిచాయి.



విజేత ఎడ్లజతతో మాజీ మంత్రి ఆలపాటి, ఎమ్మెల్యే బ్రహ్మనందరెడ్డి, అంజయ్య

ఉత్తరాఖండ్‌పై ఆంధ్రా ఘనవిజయం

మంగళగిరి స్టేడియంలో కొనసాగుతున్న క్రికెట్



అరవ్ (103 పరుగులు)



రాజేష్ (6 వికెట్లు)

మంగళగిరి సిటీ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): కూచ్ బెహర్ అండర్-19 ట్రోఫీలో భాగంగా మంగళగిరి ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఉత్తరాఖండ్‌పై ఆంధ్రా జట్టు ఘనవిజయం సాధించింది. ఓవర్‌నైట్ స్కోరు 137 పరుగులతో మూడో రోజు బ్యాటింగ్‌కు దిగిన ఉత్తరాఖండ్ జట్టు 70.1 ఓవర్లలో 255 పరుగులు మాత్రమే చేసి ఆలౌటైంది. దీంతో ఆంధ్రా జట్టు 136 పరుగుల ఆధిక్యంతో విజయం సాధించింది. ఉత్తరాఖండ్ బ్యాటర్ అరవ్ మహాజన్ 103 పరుగులతో రాణించాడు. ఆంధ్రా బౌలర్లు ఎన్.రాజేష్ 6 వికెట్లు, ఏఎన్‌వీ లోహిత్ 4 వికెట్లు పడగొట్టారు. ఆంధ్రా జట్టుకు 6 పాయింట్లు లభించాయి.

బాల్‌బ్యాడ్మింటన్‌లో గుంటూరు ప్రథమం

తూర్పుగోదావరిలో ముగిసిన అంతర జిల్లాల బాలికల పోటీలు

బిక్కవోలు, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు జడ్పీ హైస్కూల్ ప్లస్‌లో నిర్వహిస్తున్న 68వ అంతర జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ అండర్-17 బాలికల పోటీలు శనివారం ముగిశాయి. ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో గుంటూరు జట్టు నిలిచింది. ద్వితీయ, తృతీయ, నాలుగో స్థానాలు శ్రీకాకుళం, విశాఖ, ప్రకాశం జట్లు సాధించాయి. విజేత జట్లకు జిల్లా విద్యా శాఖాధికారి పి.వాసుదేవరావు ట్రోఫీలు అందజేశారు.

హోరాహోరీగా పోటీలు..

ఫైనల్స్‌లో గుంటూరు-శ్రీకాకుళం మధ్య జరిగిన పోటీలు హోరాహోరీగా సాగాయి. గుంటూరు 35-27, 35-27 స్కోరుతో శ్రీకాకుళంపై విజయం సాధించి ప్రథమ స్థానం సాధించగా, శ్రీకాకుళం జట్టు ద్వితీయ స్థానం పొందింది. అలాగే విశాఖ.. ప్రకాశం జట్టుపై 35-30, 35-31 స్కోరుతో గెలుపొంది ద్వితీయ స్థానం పొందగా ప్రకాశం జట్టు నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది..



ప్రథమ స్థానం సాధించి డీఈఓ నుంచి ట్రోఫీ అందుకుంటున్న గుంటూరు బాలికలు

రఘురామ కేసు
దర్యాప్తులో కదలిక

- సీఐడీ కార్యాలయాన్ని పరిశీలించిన దర్యాప్తు అధికారి, ప్రకాశం ఎస్పీ దామోదర్

గుంటూరు నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజును కస్టోడియల్ టార్చర్‌కు గురి చేసిన కేసు దర్యాప్తులో కదలిక మొదలైంది. నరసాపురం వైసీపీ ఎంపీగా ఉన్న సమయంలో రఘురామకృష్ణరాజును 2021 మే 14న హైదరాబాద్ నుంచి అక్రమంగా నిర్బంధించి గుంటూరులోని సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి తీసుకువచ్చి కస్టడీలో చిత్రహింసలకు గురి చేశారు. ఈ ఘటనపై గత జూన్‌లో నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో రఘురామకృష్ణరాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నాటి సీఐడీ చీఫ్ పీవీ సునీల్ కుమార్ ప్రధాన నిందితునిగా ఉండగా నాటి ఇంటిలిజెన్స్ చీఫ్ పీఎస్సార్ ఆంజనేయులు రెండో నిందితుండిగా ఉన్నారు. అదే విధంగా నాటి సీఎం జగన్మోహన్ రెడ్డి మూడో నిందితునిగా ఉండగా, నాటి సీఐడీ అదనపు ఎస్పీ రావెల విజయ్‌పాల్ నాలుగో నిందితునిగా, అదేవిధంగా నాటి జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రభావతి 5వ నిందితురాలుగా ఉన్నారు. ఆ కేసులో నాలుగో నిందితుడైన విజయ్‌పాల్‌ను మూడు రోజుల క్రితం పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధిస్తూ జడ్జి ఆదేశించారు. దీంతో ఆయనను జిల్లా జైలుకు తరలించారు. కాగా ఆయనను కస్టడీకి ఇవ్వాలంటూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్ను కోర్టు కొన్ని సాంకేతిక కారణాల నేపథ్యంలో తిరస్కరించింది. ఇదిలా ఉంటే ఈ కేసులో మొదటిసారిగా దర్యాప్తు అధికారిగా ఉన్న ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ శనివారం గుంటూరులోని సీఐడీ ప్రాంతీయ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయంలోని ప్రతి గదిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా కస్టడీలో రఘురామరాజును చిత్రహింసలకు గురిచేసిన గదిని అక్కడ పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కేసులో నాలుగో నిందితుడైన విజయ్ పాల్ ఎట్టకేలకు అరెస్ట్ అయిన నేపథ్యంలో కేసు దర్యాప్తు వేగవంతమైంది. ఆయన కస్టడీ పిటీషన్ తిరస్కరణకు గురైన నేపథ్యంలో సోమవారం మరోసారి ఎటువంటి లోపాలు లేకుండా కోర్టులో పిటీషన్ దాఖలు చేస్తామని పోలీసులు తెలిపారు. కస్టడీలో విజయ్‌పాల్ నోరు మెదుపుతారా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఆయన చెప్పే అంశాల ఆధారంగా కేసు దర్యాప్తు ఉంటుందని భావిస్తున్నారు. కేసులో ఇరువురు ఐపీఎస్ అధికారులు, మాజీ సీఎం జగన్ నిందితులుగా ఉన్న నేపథ్యంలో కేసు దర్యాపును అత్యంత జాగ్రత్తగా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో వారి అరెస్ట్‌పై చర్చ నడుస్తున్న సమయంలో ప్రకాశం ఎస్పీ దామోదర్ సీఐడీ కార్యాలయాన్ని సందర్శించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

ఉత్సాహంగా కేఎల్‌యూ స్నాతకోత్సవం

42 బంగారు, 37 రజిత పతకాలు, 166 పీహెచ్‌డీల ప్రదానం

ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్

తాడేపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల కేరింతలు.. తల్లిదండ్రుల ఆనందోత్సాహాల మధ్య తాడేపల్లి మండలం



రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ను సత్కరిస్తున్న కెఎల్ మేనేజిమెంట్ బోర్డు సభ్యురాలు కోనేరు నిఖిల

వడ్డేశ్వరంలోని కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ 14వ స్నాతకోత్సవం శనివారం జరిగింది. మాజీ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పతకాలు ప్రదానం చేశారు. రామ్‌నాథ్ కోవింద్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. శారీరక దృఢత్వం అవసరమని, యోగా ప్రాణాయామం, వ్యాయామం లాంటి కసరత్తులు చేస్తూ యువత ఎప్పుడు దృఢంగా ఉండాలని చెప్పారు. కేవలం డిగ్రీ ఉంటే సరిపోదని, డిగ్రీతోపాటు నైపుణ్యాలు నేటి యువతకు అవసరమన్నారు. కేఎల్‌యూ అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక స్పృహ అవసరమన్నారు. గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి తమ విద్యార్థులు సేవా కార్యక్రమాలు చేపడతున్నారని చెప్పారు. తమ విద్యార్థులు దేశ విదేశాల్లో రూ.57లక్షల జీతాలతో ఉద్యోగాలు సాధించి చరిత్ర సృష్టించారన్నారు. వర్సిటీ వీసీ డాక్టర్ సారధివర్మ మాట్లాడుతూ 42 బంగారు, 37 రజిత పతకాలు, 166 పీహెచ్‌డి, 604 పీజీ, 3936 యూజీ సర్టిఫికెట్లు ప్రదానం చేశామని తెలిపారు. విద్యార్థులు ఆయా విభాగాల్లో 170కి పైగా జాతీయ, అంతర్జాతీయ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేశారన్నారు. డిగ్రీలు అందుకునే విద్యార్థులతో కోనేరు సత్యనారాయణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, కలెక్టర్ నాగలక్ష్మి, రిజిస్ట్రార్ సుబ్బారావు, కేఎల్‌ఈఎఫ్ కార్యదర్శి కోనేరు కాంచనలత, ఉపాధ్యక్షులు కోనేరు రాజాహరీన్, బోర్డు సభ్యురాలు కోనేరు నిఖిల, ప్రోవీసీలు, వివిధ విభాగాల అధిపతులు, డీన్లు పాల్గొన్నారు.

ప్రశాంత్‌సిన్హాకు బంగారు పతకం

వర్సిటీలో ఉత్సాహంగా పురుషుల వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

పెదకాకాని, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఉత్సాహపూరిత వాతావరణంలో సౌత్ వెస్ట్ జోన్ అంతర విశ్వవిద్యాలయాల పురుషుల వెయిట్ లిఫ్టింగ్ పోటీలు జరుగుతున్నాయి. తొలిరోజు పోటీ ఫలితాలను నిర్వాహక కార్యదర్శి ప్రొఫెసర్ పీపీఎస్ పాల్‌కుమార్ తెలిపారు. 55 కేజీల కేటగిరీలో మంగళూరు యూనివర్సిటీకి చెందిన ప్రశాంత్‌సిన్హా బంగారు పతకాన్ని కైవాసం చేసుకున్నారు. మొత్తం 220 కేజీల బరువులెత్తిన ఆయన మొదటి స్థానంలో నిలిచారు. తిరువల్లూరు యూనివర్సిటీకి చెందిన పి.బాలాజీ, అదే యూనివర్సిటీకి చెందిన కె.సంజయ్ వెండి, కాంస్య పతకాలను అందుకున్నారు. 61 కేజీల విభాగంలో తిరువల్లూరు యూనివర్సిటీకి చెందిన పి.ధనుష్‌కుమార్ 256 కేజీల బరువులెత్తి బంగారు పతకాన్ని కైవాసం చేసుకున్నారు. నాగార్జున విశ్వవిద్యాలయ క్రీడాకారుడు డి.మౌలాలి వెండి, మంగళూరు యూనివర్సిటీకి చెందిన సుబ్రహ్మణ్య కాంస్య పతకం గెలుపొందారు.

3వరకు రాయగడ ఎక్స్‌ప్రెస్ విజయనగరం వరకే

గుంటూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): గుంటూరు - రాయగడ ఎక్స్‌ప్రెస్ రైలు నవంబరు 30 నుంచి డిసెంబరు 3వ తేదీ వరకు విజయనగరం వరకే ప్రయాణిస్తుందని రైల్వేవర్గాలు తెలిపాయి. అలానే రాయగడ - గుంటూరు ఎక్స్‌ప్రెస్ డిసెంబరు 1వ తేదీ నుంచి 4వ తేదీ వరకు రాయగడ నుంచి కాకుండా విజయనగరం నుంచి బయలుదేరి గుంటూరుకు చేరుకొంటుందని పేర్కొన్నాయి. కాగా ఈ విషయాన్ని శనివారం సాయంత్రం వరకు రైల్వే అధికారులు ప్రయాణీకులకు తెలియజేయకపోవడంతో వారు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు.

కాటన్ పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తా

● కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



స్పిన్నింగ్ మిల్లును పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని, ఎంపీ లావు, ఎమ్మెల్యే పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలోని గోపాళంవారిపాలెంలో ఉన్న టెక్స్‌టైల్ పార్కును శనివారం కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుతో కలసి సందర్శించారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి మాట్లాడుతూ సంక్షోభంలో ఉన్న కాటన్ పరిశ్రమను, రైతులను కేంద్ర ప్రభుత్వమే ఆదుకోవాలని, ఈ సమస్యను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పై ఉందని తెలిపారు. టెక్స్‌టైల్ పార్కులో పరిశ్రమలు నడుపుతున్న వ్యాపారులతో మాట్లాడిన కేంద్ర మంత్రి పెమ్మసాని వారి కష్టనష్టాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పెమ్మసాని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్స్‌టైల్ పార్కు యాజమాన్యం, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎయిడ్స్ డే సందర్భంగా రంగోలి పోటీలు

నరసరావుపేట లీగల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : వరల్డ్ ఎయిడ్స్ డే-2024 పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణా, నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని పీఎన్‌సీకేఆర్ కాలేజీలో రంగోలి కాంపిటీషన్‌ను నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు. విజేతలకు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం డిసెంబరు ఒకటవ తేదీన బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

నరసరావుపేట అర్బన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని మునిసిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శివ పార్వతుల కల్యాణోత్సవం శనివారం వైభవంగా జరిగింది. కల్యాణోత్సవంలో పలువురు దంపతులు పాల్గొన్నారు. అర్చకులు చతుర్వేదుల భ్రమర కుమార్ శర్మ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కాగా ఆదివారం ఆలయంలో చండీ హోమం నిర్వహించనున్నట్టు అర్చకులు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

రొంపిచర్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పరగటిచర్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మర్రి ఏడుకొండలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామ టీడీపీ నాయకులు శనివారం పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు. మృతుని భార్య రేణుకకు సీఎం సహాయ నిధి నుంచి రూ.35 వేల చెక్కును అందజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు సహకారంతో సీఎం సహాయనిధి కింద మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసినట్టు టీడీపీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కామినేని వెంకట రంగారావు, కందుల శ్రీనివాసరావు, బండి వెంకటరావు పాల్గొన్నారు.

రోటరీ ఆరోగ్య కేంద్రానికి రూ.25 వేల విరాళం

చిలకలూరిపేట, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట రోటరీ క్లబ్ ఉచిత ఆరోగ్య కేంద్రానికి అవసరమైన మందుల కొనుగోలు నిమిత్తం క్లబ్ పూర్వ అధ్యక్షుడు కాపు వెంకట్రావు కుమారుడు కాపు రామకృష్ణ (అమెరికా) రూ.25 వేలు విరాళంగా శనివారం అందచేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఆళ్ల వేమనరెడ్డి, కార్యదర్శి ఉప్పుటూరి ప్రసాద్, డాక్టర్ కందుల రంగారావు, దండా లక్ష్మీనారాయణ, తోటకూర వెంకట నారాయణ, గల్లా సాంబశివరావు పాల్గొన్నారు.

క్రీడలకు మౌలిక సదుపాయాలు

నూజెండ్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు ఆట లాడుకోనేందుకు సౌకర్యంగా ఉండే విధంగా క్రీడా మైదానంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్టు నూజెండ్ల జడ్పీ పాఠశాల హెచ్‌ఎం వీ.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం స్థానిక జడ్పీ పాఠశాల ఆవరణలోని క్రీడా మైదానంలో పీఎం శ్రీ నిధులతో నూతనంగా ఏర్పాటు చేసుకున్న ట్రాక్‌లు, ఇతర అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొనే విధంగా వారికి అవసరమైన ఏర్పాట్లను ప్రత్యేకంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ ఎంపీ రత్నం, ఉపాధ్యాయులు ఉన్నారు.

భక్తులకు అన్నసంతర్పణ

వినుకొండ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసం సందర్భంగా పట్టణంలోని పాత శివాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు చేతులమీదుగా సుమారు రెండు వేల మందికి భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ పవిత్రమైన కార్తిక మాసంలో ప్రతి ఒక్కరికి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలంటూ ముందుగా స్వామి వారికి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, ఆలయ కమిటీ నిర్వాహకులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం కేసులో ఒకరు అరెస్టు

ఈపూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : అక్రమ మద్యం సీసాలు కలిగి ఉన్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఈపూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్‌ఐ కే.శ్రీనివాసరావు తెలిపారు. బొల్లాపల్లి మండలం మేళ్లవాగు పరిసర ప్రాంతాలలో శనివారం నాటునారా కేంద్రాల కోసం గాలిస్తుండగా గ్రామానికి చెందిన వెంకట్రావు వద్ద 10 మద్యం సీసాలు ఉండగా వాటిని స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఎవరైన అక్రమ మద్యం విక్రయించినా, రవాణా చేసినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

3న చెరువులో చేపల పెంపకానికి వేలం

ఈపూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంగలూరు ఊర చెరువులో చేపలు పెంచుకునేందుకు డిసెంబరు 3వ తేదీన వేలం నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి ముండ్రు మనోహర్ శనివారం తెలిపారు. ఉదయం 11 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో వేలం పాట జరుగుతుందన్నారు.

మేళ్ళవాగులో ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

బొల్లాపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మేళ్ళవాగు గ్రామంలో శనివారం ఈపూరు ఎక్సైజ్ పోలీసులు గ్రామానికి చెందిన వెంకటరావుని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి పది మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ కే.శ్రీనివాసరావు, ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్‌ల రికవరీ

నూజెండ్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మృత్యుంజాపురం గ్రామానికి చెందిన వడ్లమూడి గాలెయ్య, బండారు శ్రీను ఇటీవల మొబైల్ ఫోన్‌లు పోగొట్టుకున్నట్టు ఐనవోలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయటంతో సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సెల్ ఫోన్‌లను రికవరీ చేసి శనివారం ఎస్‌ఐ బీవీ కృష్ణారావు అందజేశారు.

నగర వనంలో కార్తీక సమారాధన కార్యక్రమం

● జిల్లా స్థాయి అధికారులతో సహపంక్తి భోజనం

వినుకొండటౌన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : స్థాయి బేధాలు మరిచి సహపంక్తి భోజనం చేశామని డీఎఫ్‌వో కృష్ణప్రియ తెలిపారు. మండలంలోని వెంకుపాలెం గ్రామంలోని నగరవనంలో జిల్లా స్థాయి అధికారులకు ఫారెస్ట్ ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కలెక్టర్ అరుణ్‌కుమార్, ఎస్పీ కె.శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ సురజ్‌గనోర్, డీఈవో చంద్రకళ, డీపీవో విజయభాస్కరరెడ్డి, డీఎల్‌డీవో వెంకటరెడ్డి, డీఏవో మురళి, డీసీఆర్ అశోక్‌కుమార్, డీసీహెచ్‌వో రంగారావులతోపాటు ఇతర అధికారులు పాల్గొని సహపంక్తి భోజనం చేశారు. డీఎఫ్‌వో కృష్ణప్రియ మాట్లాడుతూ ఆహ్లాదకరమైన ప్రకృతి వాతావరణంలో అధికారులతో వనసమారాధన కార్యక్రమం సంతోషాన్ని నింపిందని, సంస్కృతి, సంప్రదాయాలు కాపాడాలనే ఉద్దేశ్యంతో వనసమారాదన కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో స్థానిక అధికారులు, తహసీల్దార్ సురేష్‌నాయక్, సీఐలు శోభనబాబు, ప్రభాకర్, ఫారెస్ట్ అధికారి మాధవరావు, ఫైర్ అధికారి నాగేశ్వరరావు, ఎంపీడీవో పుట్టారెడ్డి, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టరు రజాక్‌లతోపాటు ఇతర శాఖ అధికారులు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.



సహపంక్తి భోజనంలో పాల్గొన్న కలెక్టర్ అరుణ్‌బాబు, డీఎఫ్‌వో కృష్ణప్రియ, ఎస్పీ కంచి శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు

మాదిగల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి

● రాష్ట్ర లెదర్ ఇండస్ట్రీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి



వనసమారాధనలో మాట్లాడుతున్న ఉండవల్లి శ్రీదేవి

కోటప్పకొండ (నరసరావుపేట రూరల్), నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మాదిగల అభివృద్ధికి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని రాష్ట్ర లెదర్ ఇండస్ట్రీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి తెలిపారు. ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండలో శనివారం మాదిగల కార్తీక వనసమారాదన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉండవల్లి శ్రీదేవి, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో మానుకొండ జాహ్నవి, కొట్టా కిరణ్, కోటప్పకొండ మాదిగల అన్నదాన సత్రం వ్యవస్థాపకులు విఘ్నేశ్వరస్వామి, గుండాల సురేష్, కుంపటి రవి, చీతిరాల బాలు, మాజీ ఎంపీపీ మొండితోక రామారావు, చల్లగుండ్ల సతీష్, బీఎస్పీ నాయకులు బూదాల బాబూరావు, అట్లూరి విజయ్ కుమార్, పల్నాడు జిల్లా ఎంఆర్‌పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బొల్లాపల్లి మండలంలో డీఈవో సుడిగాలి పర్యటన



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈవో చంద్రకళ

బొల్లాపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వెల్లటూరు, బొల్లాపల్లి, జడ్పీ హైస్కూల్, కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో డీఈవో ఎల్.చంద్రకళ సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా వెల్లటూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించి అక్కడ ఉపాధ్యాయులతో మీటింగ్ ఏర్పాటు చేసి పిల్లలకు అందుతున్న సౌకర్యాలు, వెనుకబడిన విద్యార్థుల గురించి వివరాలు అడిగి తెలుకున్నారు. మంచి భోజనం అందించాలన్నారు. అలాగే కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి కొన్ని ప్రశ్నలు వేసి రాబట్టారు. స్కూల్‌లో విద్యారుకథలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు. కస్తూర్బా పాఠశాలలోని గిరిజన పాఠశాలలో విద్యార్థులతో క్లాసు నిర్వహించారు. వంటశాలలను పరిశీలించారు. అదే విధంగా జడ్పీ హైస్కూల్‌లోని విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. వెనుకబడిన బొల్లాపల్లి మండలాన్ని 10వ తరగతి పరీక్షల్లో అగ్రస్థానంలో నిలపాలన్నారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు ఏర్పాటు చేయాలన్నారు. మరలా 15 రోజుల్లో మండలానికి రావటం జరుగుతుందని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వివరించారు. ఆయా స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరు కోట్ల ఒత్తులతో శివజ్యోతి దర్శనం



ఆరుకోట్ల ఒత్తులతో దర్శనమిస్తున్న భారీ శివలింగ ఆకారం

వినుకొండ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని బోసుబొమ్మ సెంటర్‌లోని షిరిడిసాయిబాబా దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా మాస శివరాత్రిని పురస్కరించుకొని శుక్రవారం రాత్రి శివలింగమును మహిళ భక్తులతో 6 వేల ప్రమిదలతో ఒక్కొక్క ప్రమిదకు 10 వేల ఒత్తుల కట్టతో ఆరు కోట్ల ఒత్తులతో దీపంను వెలిగించారు. ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీనివాసశాస్త్రి, ఆలయ కమిటీ నిర్వహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

91.88 శాతం పింఛన్‌ల పంపిణీ పూర్తి

శావల్యాపురం, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పింఛన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని మండలంలోని 11 గ్రామసచివాలయాల పరిధిలో శనివారం నిర్వహించారు. శావల్యాపురంలో జరుగుతున్న పింఛన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీవో పి.సీతారామయ్య క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో మొత్తం 5863 మంది పింఛన్ లబ్ధిదారులుండగా వారిలో 5387 మందికి పింఛన్‌లు పంపిణీ చేశామని, 91.88 శాతం పింఛన్‌ల పంపిణీ పూర్తయిందన్నారు. మిగిలిన పింఛన్‌లను సోమవారం అందజేయనున్నట్లు చెప్పారు.

● రొంపిచర్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మునమాక గ్రామానికి చెందిన కొత్తపల్లి కోటేశ్వరరావు, పలుకూరి రాజ ఇరువురు కాళ్ళకు గాయాలై నరసరావుపేటలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే వీరు ఆస్పత్రిలో ఉండటంతో శనివారం సచివాలయ సిబ్బంది అక్కడకు వెళ్ళి పింఛన్ అందజేశారు. తమకు పింఛన్‌ను అందజేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ బాపతు అనురాధ, మాజీ ఎంపీటీసీ కుంపటి రవి ఉన్నారు.

● నూజెండ్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ లబ్ధిదారులకు శనివారం ఉదయం 5 గంటల నుంచే సచివాలయ ఉద్యోగులు పింఛన్ పంపిణీని చేపట్టారు. పింఛన్ పంపిణీ విధానాన్ని ఎంపీడీవో ఉమాదేవి ఉదయం నుంచే వివిధ గ్రామాల్లో పరిశీలించారు.



జ్యోతిని వెలిగిస్తున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

యువకులందరూ పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

● ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

నరసరావుపేట రూరల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : నిరుద్యోగ యువకులందరూ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రాయితీలు, వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు అందించడం జరుగుతుందని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. పట్టణంలోని భువనచంద్ర టౌన్ హాలులో పరిశ్రమల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలపై జిల్లా స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, కలెక్టర్ పి .అరుణ్ బాబు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, పిఎంఈజీపీ అధికారులు, ఆర్డీవో, ఎల్‌డీఎం రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పథక సంచాలకులు బాలునాయక్, పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నవీన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఉన్న పరిశ్రమలకు సంబంధించిన ప్రతినిధులకు, మహిళలకు జిల్లా స్థాయిలో అవగాహన కలిగించారు. కలెక్టర్ పి.అరుణ్‌బాబు మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువత అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

రైతుసేవాకేంద్రాల్లో మద్దతు ధరకు ధాన్యం కొనుగోళ్ళు

● జిల్లా వ్యవసాయశాఖాధికారి మురళి



రైతులతో మాట్లాడుతున్న డీఏవో మురళి

శావల్యాపురం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా 115 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనుందని జిల్లా వ్యవసాయశాఖాధికారి ఇంగిరాల మురళి అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో శావల్యాపురం గ్రామంలో రైతులు సాగు చేసిన వరిపంటను ఆయన శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డీఏవో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్మాలనుకొనే రైతులు తమ పరిధిలోని రైతుసేవాకేంద్రాల్లో ముందుగా రిజిస్ట్రేషన్‌లు చేయించుకోవాలన్నారు. ఆయనతో పాటు ఇన్‌చార్జి ఎంఏవో రామినేని రామారావు, వీఏఏ వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్‌గేమ్స్ పోటీల్లో శావల్యాపురం బాలికల ప్రతిభ

శావల్యాపురం, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ అంతర్ జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్ పోటీల్లో శావల్యాపురం జడ్పీ పాఠశాల విద్యార్థినులు అత్యున్నత ప్రతిభ కనపరిచారని గుంటూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ బాలికల కోచ్, శావల్యాపురం జడ్పీపాఠశాల పీడీ రాగుల రాధాకృష్ణమూర్తి శనివారం తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలులో ఈనెల 29, 30 తేదీల్లో జరిగిన 68వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ అంతర్ జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్ అండర్-17 బాలికల విభాగంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు తరపున పాల్గొన్న ఐదుగురు బాలికలు అత్యున్నతమైన ప్రతిభను కనబరచి జిల్లా జట్టును ప్రథమస్థానంలో నిలిపారని చెప్పారు. శావల్యాపురం జడ్పీ పాఠశాలకు చెందిన సీనియర్ ఇంటర్ బాలికలు కావ్య, సమీర, జూనియర్ ఇంటర్ బాలికలు స్రవంతి, దేవమణి, దివ్యలు ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు తరపున పాల్గొన్నట్లు తెలిపారు. ప్రతిభ చూపిన బాలికలను పాఠశాల పీఎంసీ చైర్మన్ పాటిబండ్ల శ్రావణ్ కుమార్, హెచ్ఎం బొడ్డపాటి విజయలక్ష్మి, స్టాఫ్ సెక్రటరీ బీవీ నాగేశ్వరరావు, శ్రీనివాసరాజు, శ్రీకాంత్ తదితరులు అభినందించారు.

వైభవంగా చెన్నమల్లేశ్వరస్వామి కల్యాణ వేడుకలు

కారుమంచి(శావల్యాపురం), నవంబరు 30(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసాన్ని పురస్కరించుకొని మండలంలోని కారుమంచి గ్రామంలో ఉన్న శ్రీగంగా భ్రమరాంబ సమేత చెన్నమల్లేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారి కల్యాణ వేడుకలను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు వేకువజామునే దేవాలయానికి చేరుకొని స్వామివారికి క్షీరాభిషేకాలు నిర్వహించి నూతనవస్త్రాలు, పూలమాలలతో స్వామివారిని అందంగా అలంకరించారు. ఆలయపూజారి పాపరాజు పవన్‌కుమార్ ఆధ్వర్యంలో గణపతిహోమం, మహన్యాస ఏకదశ రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బొల్లా రామాంజనేయులు, శ్రీనివాసరావు, ఇడుపులపాటి హనుమంతరావు, జి.శివశంకర్, కేతినేని ఆంజనేయులు, ఎం.రామకోటేశ్వరరావు, పి.చంద్రశేఖర్ దంపతుల చేతులమీదుగా మేళతాళాలతో స్వామివారి కల్యాణాన్ని జరిపించారు. గ్రామానికి చెందిన అప్పలనేని చిన్న వీరాంజనేయులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించగా కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు.

అధ్వాన రహదారికి ఎట్టకేలకు మోక్షం

నాదెండ్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : గుంతలతో అధ్వానంగా తయారైన రహదారికి ఎట్టకేలకు మోక్షం కలిగింది. గణపవరం గ్రామ పరిధిలోని శివ ప్రియ నగర్ జాతీయ రహదారి నుంచి గణపవరం, నాదెండ్ల, చిరుమామిళ్ళ, జంగాలపల్లి గ్రామాల మీదుగా సంక్రాంతిపాడు గ్రామం వరకు మరమ్మతులు చేసేందుకు ప్రభుత్వం రోడ్లు, భవనాల శాఖకు రూ.30 లక్షల నిధులను మంజూరు చేసింది. ఈ క్రమంలో జాతీయ రహదారి నుంచి గణపవరం కుప్పగంజి వాగు వరకు అధ్వానంగా ఉన్న రహదారికి సుమారు 150 మీటర్ల మేర తారు రోడ్డు వేశారు. అదేవిధంగా గుంతలకు మరమ్మతులు చేశారు. దీంతో ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు కూటమి ప్రభుత్వం కృషికి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కృష్ణవేణి డిగ్రీ కాలేజీకి రోటరాక్ట్ బెస్ట్ కాలేజ్, ప్రజంటేషన్ అవార్డులు

నరసరావుపేట టౌన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : స్థానిక కృష్ణవేణి డిగ్రీ కాలేజీ రోటరాక్ట్ క్లబ్ బెస్ట్ కాలేజీ, బెస్ట్ ప్రజంటేషన్, బెస్ట్ మెంబర్‌షిప్ డెవలప్‌మెంట్ అవార్డులను కైవసం చేసుకుందని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. నరసరావుపేట ఎంఏఎం కాలేజీలో నరసరావుపేట రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ ఫీనిక్స్ సంఘమమ్ గ్రూప్-4, గ్రూప్-5 మీట్ నిర్వహించారు. ఈ మీట్‌లో కృష్ణవేణి డిగ్రీ కళాశాల ఈ ఘనత సాధించిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను క్లబ్ కో ఆర్డినేటర్ ఎం.బాలకోటేశ్వరరావు, ప్రెసిడెంట్ రత్నావళి, సెక్రటరీ డీ.హర్షిత అభినందించారు.

కేశానపల్లి సుబ్బారావుకు ఎఫ్ఐసీఎస్ పురస్కారం

వినుకొండటౌన్, నవంబర్ 30 (ఆంధ్రజ్యోతి) : 132వ ప్రపంచ పిక్టోరియల్ ఫొటోగ్రఫి డే సెలబ్రేషన్స్ సందర్భంగా ఆచార్య నాగార్జున యూనివర్సిటి, ఫొటోగ్రఫి అకాడమి ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన పోటీల్లో వినుకొండకి చెందిన కేశానపల్లి సుబ్బారావును ఎఫ్ఐసీఎస్ పురస్కారంతో శుక్రవారం సన్మానించినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ ఫొటోగ్రఫి దినోత్సవం సందర్భంగా ఆచార్య నాగార్జున యూనివర్సిటిలో జరపడం చారిత్రక వేదిక అని ఆయన తెలిపారు. ఫొటోగ్రఫిలో నిష్ణాతులుగా కొనసాగుతున్న ఫొటోగ్రాఫర్స్‌ను సన్మానించడం జరిగిందన్నారు.



లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేస్తున్న చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన

రేపటి నుంచి కొత్త పెన్షన్లు, రేషన్ కార్డుల దరఖాస్తుల ప్రక్రియ

● ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, నవంబరు 30 (అంధ్రజ్యోతి) : డిసెంబరు 2వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కొత్త పెన్షన్లు, రేషన్‌కార్డుల దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కాబోతున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. పట్టణంలోని రెండో వార్డు సీతయ్యనగర్‌లో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి ఆయన ఇంటింటికి తిరిగి వృద్ధులకు, దివ్యాంగులకు శనివారం పెన్షన్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ 1వ తేదీ సెలవు అయితే 30న పెన్షన్లు అందిస్తున్నామని, ఇలా నెలకు రూ.4 వేలు ఒకటవో తేదీనే ఇంటికే పెన్షన్లు ఇస్తున్న ప్రభుత్వం దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ వలనే ఇది సాధ్యమవుతుందన్నారు. ఐదేళ్ళ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను మోసం చేశారని, పెన్షన్ల పంపిణీపై వెయ్యి పెంచడానికి ఐదేళ్ళు పట్టిందన్నారు. పెన్షన్ పంపిణీలో రాష్ట్రంలోనే వినుకొండ ముందుందని, చరిత్రలో ఎన్నడు లేని విధంగా ఒకరోజు ముందు 99 శాతం మంది లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశామన్నారు. వైసీపీ ఐదేళ్ళ పాలనలో రాష్ట్రంను విచ్చలవిడిగా దోచుకున్నారని, ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికను కూడా అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీలను, పేదలను నిర్లక్ష్యం చేసినందుకే వైసీపీని ఇంటికి సాగనంపారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుబాష్‌చంద్రబోస్‌తోపాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణంలో ప్రతిరోజు తాగునీటి సరఫరాకు చర్యలు

● మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని

● సమస్యలపై గళమెత్తిన కౌన్సిలర్లు



సమస్యలను ప్రస్తావిస్తున్న టీడీపీ కౌన్సిలర్ల గ్రూపు నాయకుడు గంగా శ్రీనివాసరావు

చిలకలూరిపేట, నవంబరు30 (ఆంధ్రజ్యోతి): త్వరలో పట్టణ ప్రజలకు ప్రతి రోజూ తాగునీరు అందేలా చర్యలు తీసుకో నున్నట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని తెలిపారు. శనివారం జరిగిన మునిసిపల్ కౌన్సిల్ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. పలువురు కౌన్సిలర్లు తమ వార్డులలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. స్థానిక నరసరావుపేట రోడ్డులో మాజీ మంత్రి రజిని ఇంటి నిర్మాణ సమయంలో మురుగు కాల్వల స్వరూపాన్నే మార్చి వేశారని, ఈ కారణంగా పలు కాలనీలలో ముంపు సమస్య ఏర్పడిందని టీడీపీ పక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు ఆరోపించారు. గతంలో మునిసిపాలిటీలో పనిచేసిన అధికారులు మాజీ మంత్రి ఇంటి నిర్మాణం కోసం డ్రెయి న్లను తొలిగించారని, పూర్తి విచారణ చేసి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. నరసరావుపేట సెంటర్, ఎస్‌బీఐ కాంప్లెక్స్ వద్ద సర్వీసు రోడ్లపై ఆక్రమణలు పెరిగిపోయాయని, పలుచోట్ల రోడ్లను ఆక్రమించి కొంత మంది అద్దెలు వసూలు చేస్తున్నారని వెల్లడించారు. ఫ్లెక్సీల వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాటిని తొలిగించాలని కోరారు. 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ కుళాయిలను క్రమబద్ధీకరించాలని, కుక్కల బెడద తొలగించాలని కోరారు. వైసీపీ కౌన్సిలర్ వడితే కోట్యానాయక్ మాట్లాడుతూ నరసరావుపేట రోడ్డులో డివైడర్లు ప్రారంభమయ్యే ప్రాంతంలో, టీడీపీ కార్యాలయం వద్ద తరుచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణంలో మురుగునీరు గణపవరంలోకి రాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని వైసీపీ కౌన్సిలర్ వెంకటేశ్వరరావు కోరారు.

మునిసిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు మాట్లాడుతూ గణపవరం మురుగు సమస్య పరిష్కారానికై కొత్తగా కాల్వ నిర్మాణానికి రూ. 25 కోట్లతో అంచనాలు తయారు చేసి పంపామని వెల్లడించారు. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. మునిసిపాలిటీ ఆదాయాన్ని పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నామని, 633 కట్టడాలపై కొత్తగా పన్నులు వేసి రూ.48 లక్షలు వసూలు చేసినట్లు చెప్పారు. అక్రమ కుళాయిల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సుమారు రూ.10 కోట్ల ఆస్తి, నీటి కుళాయిల పన్నులు వసూలు కావలసి ఉందని, వీటి వసూలుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసినట్లు చెప్పారు. అక్రమణల తొలగింపు కొనసాగిస్తామన్నారు. అనధికార ఫ్లెక్సీలు తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. టిడ్కో గృహాల వద్ద పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక సిబ్బందిని నియమించనున్నట్లు చెప్పారు.

కొండవీడుకోటను సందర్శించిన గోల్కొండ హోటల్స్ అధినేత రామిరెడ్డి

కొండవీడుకోట(యడ్లపాడు), నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చారిత్రక కొండవీడుకోటను గోల్కొండ హోటల్స్ అధినేత నడికట్టు రామిరెడ్డి శనివారం సందర్శించారు. కొండవీడుకోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డితో కలసి ఘాట్ రోడ్డులో కొండలపైకి చేరుకున్న ఆయన అక్కడ చారిత్రక కట్టడాలను పరిశీలించారు. యోగివేమన మండపం, లక్ష్మీనరసింహస్వామి దేవాలయంతోపాటు పలు దేవతా విగ్రహాలను సందర్శించారు. ప్రపంచ పర్యాటక కేంద్రంగా కొండవీడుకోటను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, చేపట్టిన అభివృద్ధి పనుల గురించి శివారెడ్డి వివరించారు. అంతేగాకుండా కొండవీడుకోట చుట్టు ప్రక్కల గ్రామాల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి గురించి తెలియచేశారు. అనంతరం కొండవీడుకోటలో చెత్తను తరలించేందుకు రామిరెడ్డి తన సొంత నిధులతో అందజేసిన వాహనాన్ని పరిశీలించారు.



చెత్త సేకరణ వాహనాన్ని పరిశీలిస్తున్న గోల్కొండ హోటల్ అధినేత నడికట్టు రామిరెడ్డి, కొండవీడుకోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ శివారెడ్డి

మద్దిరాలకు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు సత్కారం



మద్దిరాల గంగాధర్‌ను సత్కరిస్తున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

నరసరావుపేట టౌన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : నరసరావుపేట ఎంపీ కార్యాలయంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలును నాయీ బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన మద్దిరాల గంగాధర్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గంగాధర్‌ను ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు శాలువాతో సత్కరించి అభి నందించారు. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసే వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని, అందుకు నిదర్శనం గంగాధర్‌ని ఏపీ నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించడం అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో బీసీలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అణిచివేతకు గురయ్యారన్నారు. బీసీ సంక్షేమం, అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్నారు.